పెట్టిన బిల్లుయొక్క వివరాలను గురించి మనవి చేస్తాను. ఈనాడు ప్రభుత్వం నిష్ప్రయోజనమైన బిల్లును ప్రవేశపెట్టిందని చెప్పటానికి విచారిస్తున్నాను కెలం గారాంయిస్టులో పున్నప్రకారం, 8,600 నికరాదాయం వచ్చేభూమి సీలింగు పెట్టి నట్లయితే 8 లక్షల 88 వేల ఎకరాలు భూమిలేని పేదవారికి పంపకం చేయవచ్చు వని బోర్డు ఆఫ్ రెవెన్యూ ప్రకటించింది. ఎన్ని ఎకరాలు సీలింగు పెట్టినప్పటికి, పేదలకు పంచటానికి భూమి మిగలదు అని మంత్రిగారు చెబుతున్నారు. వాకు మాత్రం ఇది చాలా రెడిక్యులస్ గా వున్నది అని మనవి చేయటానికి విచారిస్తున్నాను మనం చట్టాలు చేయడం ఎందుకు? ఏ చట్టం చేసినా అమలు జరగదు. అని చెప్పే టప్పుడు యిక్కడ మనం పని లేకవా కూర్చోవడం? చట్టం చేసినప్పుడు దానిని genuine గా అమలు జరిపే ప్రభుత్వం ఉన్నట్లయితే తప్పనిసరిగా అమలు జరుగు తుంది. అమలు జరిపి తీరాలి. రంగారెడ్డిగారి లాంటి రెవెన్యూమంత్రులు భూస్వామ్య చుట్టాలు అయిన రెవెన్యూ మంత్రులు ఉండి దానికి ఎక్కడికక్కడ చూట్లు బిగించి, మనుషులు జరగకుండా చిన్నాభిన్నం చేశారు. ఇది నేను చెప్పే విషయమే కాదు, శ్రీ నందాగారు కూడా ఒక పుస్తకంలో వ్రాశారు ఎందువల్ల మాత్రమే చట్టాలు కూడా అమలు జరుగడంలేదు అంటే political pressures వల్ల (రాజకీయాలు ప్రకటంగా అమలు జరపలేక పోతున్నామని వెలిబుచ్చారు అందు వల్ల శ్రీ రంగారెడ్డిగారు అలాంటి వాదన తీసుకురావడం చాల హాస్యాస్పదం అని నేను మనవి చేస్తున్నాను. చట్టం యొక్క విలువే పోతుంది. బిన్ని ఎకరాలు పెట్టినా గాని భూమి మిగలదు అంటే మనం ఎందుకు యిక్కడ కూర్చోవడం, పనిలేకనా? అని నేను అడుగుతున్నాను నేను చెప్పే మూడు సవరణలు అంగీకరించమనండి. ఎట్లా జస్టిఫై చేసుకుంటారో తరువాత ఆలోచిస్తాం. చేసిన తప్పును సమర్థించుకోవడం కోసము చట్టంయొక్క పేజ్‌నెస్ అని చెప్పుకోవడం చాల బాధాకరం అని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు పండర్‌ఫుల్ గా ప్రతివారు వారించే విషయం ఏమి టంటే కార్మికులు పెంచినంత గాని, స్వతంత్ర పార్టీ నుంచి గాని మాట్లాడేటప్పుడు ఆయ్యా, ఒక్కొక్కరు ఎకరాలు పండించుకోలేదా, 10 ఎకరాలు పండించుకోలేదా? Basic family holding కి ఎకరాలు పెట్టినారు, ఇది మీకు అన్యాయం అని ఒక్కరు అనలేదు. ఏమిటి ఈ సీలింగు, 20 ఎకరాలేనా పెద్దా ఇంకేనా మాకు ఇవ్వొచ్చు అని ఒక్కరు అనటంలేదు. వీళ్ళంతా పెద్ద Lawyers ఈ lawyers వాదం వల్ల చట్టాన్ని వెనుకకు పట్టించడం చాల అవాంఛనీయమైన విషయం. మాయిష్టు ప్రభుత్వం దంగా నాకు భేషజమ్ము గాని రాజకీయాల్లో వివక్షాలను పక్కనుంచడం వార్యమని అని మేము మనవి చేస్తున్నాము. శ్రీ రామారెడ్డిగారు చెప్పినట్లు ఒక పుస్తకం చూచి మాకు లేదు అంటున్నారు 8 లక్షల ఎకరాలు భూమి ఉన్నదని చెప్పారు. నిజంగా ఆ పండితులలోపే మీరుగాని మనకు ప్రాంతాలనిబట్టయితే రాజ గాము చాల నష్టపోతారు. ఇనుపకుంటి కూడా పేద ప్రజలలో భూమి లేదా అని

అంశే ఎలా వుంటుంది ? బిల్లులోవుండె అన్ని విషయాలను సమన్వయం చేసి చూస్తే భూమి ఎంత మిగులుతుందో తెలుస్తుంది Family holding, Ceiling, family యొక్క నిర్వచనం, Exemptions ఈ వాలుగు చూచినట్లయితే ఒక్కొక్కరు మనిషి ఎంత ఉంచుకోవచ్చు అని అంశే, కళా వెంకటరావు గారి బిల్లు ప్రకారం అయిదుగురు గల కుటుంబానికి 72 వేలు ఆదాయం వచ్చే భూమి ఉంచుకోవచ్చు. ఇప్పుడు మన మంత్రిగారి బిల్లులో కొన్ని classifications ఉన్నాయి ఆ classification C.D. class భూములలో ప్రభుత్వం చెప్పేరట్లు 200 నికరాదాయం పేను తున్నప్పటికీ ఇమారు లక్ష రూపాయలకు పైగా ఆదాయం వచ్చే భూమి ఉంచుకోవానికి మన రాష్ట్రంలో పీలు వున్నది లక్ష రూపాయలు ఆదాయం వచ్చే భూమి ఉంచుకోవచ్చునో లేదో 4 క్లాజులు సమన్వయం చేసి చెప్పండి తెలియక కొందరు వచ్చే ఏటికి ఈ పీలింగు అని అంటున్నారు. వచ్చేనాటికి అయినా లక్ష రూపాయల ఆదాయం వచ్చే భూమిని ఉంచుకోవచ్చునా ఈ 4 క్లాజులను చూచినట్లయితే తెలుస్తుంది. ఏ క్లాజుకు ఆక్లాజు చర్చించడం కాకుండా 4 క్లాజులు కలిపి చూచినట్లయితే మన రాష్ట్రంలో ఇప్పుడు ఉన్నటువంటి భూవ్యామ్య విధానం ఉన్నది. ఉన్నట్లుగా చెక్కు చెదరకుండా ఉంచబోతున్నది ఒక్క సెంటుభూడ కదిలించలేదు. ఈ విషయం మంత్రిగారి దగ్గర నేను బుజువు చేయగలను కాదని వారిని బుజువు చేయమనండి. ఈ నాలుగు క్లాజులను కలిపి చూచినప్పుడు అయిదుగురు కలిసి ఉంటున్నప్పుడు ceiling, holding, exemptions అవన్నీ పోగా ఒక్క సెంటు అయినా మిగులు తుంచా ? Idiot ఏవరైన ఉంటే తప్ప commonsense ఉన్న వాళ్ళెవరైనా ఈ బిల్లుద్వారా భూమి లభిస్తుందని అనుకోవడం కేవలం భ్రమ, పొరపాటు అని మనవి చేస్తున్నాను. మొట్టమొదట వారు కూడ లేదు, లేదు అని అంటూ వాళ్ళు వీళ్ళు చెప్పేటప్పటికి ఉంటుందేమోనని అంటున్నారు. ఎంత మిగులుతుందో లెక్కలు వేసి నెమిశే మంచిది. లెక్కలు కూడ అక్కరలేదు. ఈ క్లాజుల ప్రకారం యింత మిగులుతుందని ఉజ్జాయింపుగా చెప్పమనండి. అసలు మిగల్చడానికి అవకాశం వున్నదా ? లక్ష, లక్షన్నర రూపాయలు ఆదాయం వచ్చే భూములు ఉంచుకోవానికి అవకాశం వున్నదో లేదో చెప్పమనండి. అలాంటి ఇది ఎగ్జిబిషన్ బిల్లు అని కాంగ్రెసువైపునుంచి అన్ని వైపులనుంచి చెప్పారు. Legislature చరిత్రలో యిటువంటి అద్భుతాన్ని మొన బిల్లు వుంటుందని నేను అనుకోవడంలేదు. ప్రభుత్వం ఏదైనా ఒక బిల్లు తీసుకువచ్చింది అంటే దానికొక purpose వుంటుంది. కాని ఈ purpose ను స్పష్టంగా ప్రజలకు చెప్పకుండా అసలుఉద్దేశ్యం ఒకటి కాకుండా బిల్లును ఈ సెలక్టుకమిటీలో ప్రవేశపెట్టడాన్ని చాయకత్వం చేస్తున్నాము కనుక యిది చరిత్ర లో legislature history లోను ఇలాంటి బిల్లు చూడలేదని మనవి చేస్తున్నాము మహరాష్ట్రలో కూడ తేలిక చెప్పడమన్నారు. అంత్రప్రదేశ్ లో ప్రతిపాదించారు. తమిళనాడు కేవలం ఆరు ఎకరాలతో వదిలిపెట్టారు. కాని మన

assured wet క్రింద ఎకరానికి 15 బస్తాలు పండేభూమి 15 standard acres వదిలిపెట్టినట్లయితే రాష్ట్రంలో సుమారు 48,397 ఎకరాలు మిగులుతుంది. Converted standard acres కి లక్షలు ఉన్నది బంజరు భూమి ఉన్నది. ఈ విధంగా మొత్తం 20,48,292 ఎకరాలు పెంచడానికి అవకాశం ఉన్నది. 20 standard acres అని తీసుకుని దాని ప్రకారం సీలింగు పెట్టినా కూడా మన రాష్ట్రంలో converted standard acres 9,30,964 ఎకరాలు, బంజరులు కి లక్షల ఎకరాలు, మొత్తం 15,30,964 ఎకరాలు పెంచడం చేయడానికి అవకాశం ఉన్నది. ఇటువంటి మంత్రిగారు తీసుకురాము అనండి అది ఒక రకము తెస్తాము అని sympathy గా చెప్పి ఎందుకు కొరగాని బిల్లు తీసుకురావడం వల్ల ఏ మాత్రం ప్రయోజనం లేదు. ఇది ఒక వర్గానికి సంబంధించిన విషయం కాదు. జాతీయసమస్య. ఇలాంటి జాతీయ సమస్యను నిర్లక్ష్యంచేసి, ఆ ఆశయాన్ని సఫలం చేయడానికి సరైనబిల్లు రాకుండా వుండడంవల్ల మన జాతీయ ఆర్థిక విధానం ఎంతో వెనకబడుతుంది. మనదగ్గరి రుతురుమీద ఆధారపడవలసిన పరిస్థితి వచ్చిపడుతుంది. మనకు తిండి కరువు వస్తుంది ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని చూస్తే ఈ బిల్లు ఏమాత్రంకూడా పనికిరాదు. దీనిని పూర్తిగా మార్పు చేయాల్సిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపిన తరువాత పూర్తిగా తలక్రిందులై amended రూపంలో వచ్చింది. శ్రీ రంగారెడ్డి గారు తెలంగాణాలో ex-protector అనీ, తెలంగాణా rights కోసం పోరాడేవారని ప్రతిపక్ష నీట ముంచినా పాలముంచినా తెలంగాణా ప్రజల భవిష్యత్తు అనుకున చేతులో వున్నది. అన్నెం అయితేనేమి, మున్నెం అయితేనేమి అన్నట్లు లక్షణంగా తెలంగాణా ప్రజలను నీటనే ముంచారు. ప్రభుత్వం తరపున మంత్రిగారు protected tenants కు right of ownership ఇస్తామని బిల్లులో పెడితే రంగారెడ్డి గారు రేపు పబ్లిక్ బిల్లు తీసుకురాబోతున్నాము, దీనిలో వద్దు అంటున్నాము, బిల్లు తెస్తే అసాధు తీసివేయ కూడదా? Land reforms bill తీసుకురావడానికి 2 సంవత్సరాలు పట్టింది. Tenancy Bill తీసుకువస్తే అది Select Committee కి రావడానికి ఎంత సమయం పడుతుంది? ఈ లోపల ఎంతమంది కౌలుదారులకు ఎంతమంది యజమానులు భూములు వదిలిపెట్టండో ఆలోచించారా? Executive orders ఇవ్వలేము అంటున్నారు. ఇవ్వడం అనేది చేయగలరు. ఎంతమంది కోర్టులకు వెళ్ళగలరు. ఎంతమంది కోర్టులకు వెళ్ళగలరు. ఎంతమంది కోర్టులకు వెళ్ళ

పిటీషన్లను యిందులో ఏ ఎంక్వయిరీ చేయడం మాత్రం సరికాదు కేసు క్లియర్ తీసుకు వస్తాను, అని వారు చెబుతారు - నాకు తెలుసు కాని అచరణలో ఎక్కడ యిబ్బందులను కూడ గమనించుకోవాలని మనవి చేస్తున్నాను కొంతమంది మేము కానికి సూటి ఉన్నటని చెబుతున్నారు కొంతమంది లేదని చెబుతున్నారు. ఒకరిని ఒకరు కొంత కాలం మోసం చేయవచ్చు, ఒకరు ఆజీవరసీ-కొంతకాలం మోసం చేయవచ్చు కాని ప్రభుత్వం అందరినీ అంతకాలం మోసం చేయగలమని భ్రమించడం కొరపాటు చర్చ చేసిన తొందరలో వారి పేర్లు ఎక్కడైన లగించుకున్నా దానితోపాటు ఎంతోమంది చేతాన్ని ఉండొచ్చు సాధ్యమైన విషయంకాపని ఎనవిచేస్తూ తగు మార్పులు చేయాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

*ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి) :- అధ్యక్షా, ఈ బిల్లు మీద 30 మంది కాంగ్రెసు గౌరవసభ్యులు, 18 మంది కమ్యూనిస్టు గౌరవసభ్యులు, 7 గురు స్వతంత్రపార్టీ సభ్యులు, ఇద్దరు ఇండిపెండెంట్ గౌరవసభ్యులు ఉపన్యాసాలు చేశారు. అయితే వారందరూ కొన్ని విషయాలు సమూహంగా చెప్పారు. ఇవి విషయాలు కొద్ది కొద్దిగా చర్చించారు వాటికి ప్రభుత్వ తరపున చెప్పే ముందు నేను land reforms ను సక్రమముగా నిర్ణయించే సందర్భంలో గుర్తుంచుకోవలసిన కొన్ని ముఖ్యమైన విషయాలు వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

మొదటిది - కేవలం భూమి దేశంలోని పీడితవర్గాన్ని తొలగించడానికి సరిపోదు

రెండవది - అంతమాత్రమునేన ప్రభుత్వం land reforms తీసుకువచ్చి పీడితవర్గాన్ని రాష్ట్రీమంతటా పంచిపెడుతుందని కాదు, పీడకవర్గాన్ని తొలగించే ఉద్దేశ్యములోనే ప్రభుత్వం వున్నది.

మూడవది - భూమిలేని పీడితులకు భూమి యివ్వడమయినప్పటికి వారిని ఇతర వృత్తులనుండి తొలగించవలెనుటయే ప్రభుత్వ ఉద్దేశం కాదు.

నాలుగవది - ఉత్పత్తిని అధికం చేయవలెనుటయే ప్రభుత్వ ఉద్దేశం గాని, national wealth ను నష్టపరచవలెనుట ఉద్దేశం కాదు

ఇక ప్రభుత్వం పీడితులకు యివ్వదలచుకుండా బోర్డులు మాత్రమే పంచిపెడుతుంది గానీ యివ్వరు లేక వాటిచ్చారా పంచిపెట్టము. అది అబద్ధమని అనేకమంది గౌరవసభ్యులు ఉపన్యాసాలలో అన్నారు మరియు అది నాడు అనే విషయం కూడ గౌరవసభ్యులు తెలుసుకోవాలి. నేను ఉదహరించిన విషయాలు ప్రభుత్వమందించినవేనని, ఆలోచించిన మీదట సభ్యులు తెలిసిన రీతిలో సభ్యులకు సైతం కూడా ఇవి నిర్ణయమునకు రావలసి వుంటుంది.

కొందరు గౌరవ సభ్యులు ప్రభుత్వమును గురించి చాలా క్రిందికి పోయి మాట్లాడినారు. ఏగ్లు, రోషము, మోసము మొదలైన మాటలు కూడ వారు ఉపయోగించారు. కాని, నాకు తెలుసు. వారు తమ అలవాటు ప్రకారంగా వాటిని ఉపయోగించారు. కనుక నేను వాటిని విస్మరించి మర్యాదగా వారికి ప్రత్యుత్తరమిస్తున్నాను.

వారు ముఖ్యంగా నాలుగు విషయాల గురించి చాలా చర్చ చేశారు. ప్రతి గౌరవసభ్యునికి యీ విషయాలకు సంబంధించి విడివిడిగా నేను జవాబు యిస్తూ, అందరికీ కలిపి ప్రత్యుత్తరమిస్తాను. ఈ నాలుగు విషయాలు కానివాటిని తరువాత చర్చిస్తాను. తద్వారా నా ఉపన్యాసాన్ని త్వరగా ముగించడానికి వీలవుతుంది.

ముఖ్యమైన ఆ నాలుగు విషయాల గురించి ముందు మనవిచేస్తాను.

ఆ నాలుగు విషయాలు యిమి:

(1) వీలింగు,

(2) బ్యాక్‌లాగ్స్,

(3) ప్రతిఫలం,

(4) భూములు బ్రూక్‌ఫీల్డ్ చేయడం.

ఇందులో మొదటిది వీలింగ్ ఒక మంచి విషయం, నా భారమును భూమి వరకు తగ్గించినైనా చిన విషయమేమంటే, ప్రతిపక్ష సభ్యులు, ప్రభుత్వపక్ష సభ్యులు కొందరు, హైదరాబాదు చట్టమును చాలా మెచ్చుకున్నారు. కనుక యిప్పుడు హైదరాబాదు చట్టాన్నే యిందులో పొందువరించామ అనే విషయాన్ని రుజువు చేస్తే వారి ఆక్షేపణలన్నీ తీరిపోతాయి. ముందు హైదరాబాదు చట్టంలో ఉన్న విషయాలు గౌరవ సభ్యుల దృష్టికి తెస్తాను.

వనిమిదరాళ్ళు అంతకంటే ఎక్కువగా వుంటే అది ఎకరాలు family holdings. వనిమిదరాళ్ళకంటే ఎక్కువగా వున్నది విడిచిపెట్టి, యివర wet land విషయములో family holding కి ఎకరాలు.

మిగిలిన రాబడినే కూడా యిందులో చూపించారు. పదహారు dry land చూపించారు. వర్షపాతం, ఫలదీకరణ శక్తిని సంబంధించి వనిమిది జిల్లాలు కూడా వుంటే ఎక్కువగా వుంటే 24 ఎకరాలు వున్నాయి. నీ జిల్లాలకంటే ఎక్కువగా వుంటే 88 ఎకరాలు వున్నాయి. వీటికి భూములలో 3 జిల్లాలకంటే ఎక్కువగా వుంటే 48 ఎకరాలు వున్నాయి. అంతకు ఎక్కువగా వుంటే 72 ఎకరాలు వున్నాయి.

ఇక మేము ఇక్కడ ఏమి ఏర్పాటు చెశామో మీ దృష్టికి తీసుకువస్తాను. మొదట dry land గురించి మనవిజేస్తాను ఎందుకంటే – దీని విషయమే చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు అందులో తరిభూములను కూడా మేము చెర్చాము అంధ్రలో తొమ్మిదవ తరగతికంటె తక్కువగా మన్న భూములు మేము dry లో చేర్చాము తెలంగాణాలో ఏ పనరులైతె భూస్వామి స్వంత ఖర్చులతో చేశారో, అది wet సేద్యం అయినప్పటికిని, dry లో చేర్చవలయునని హైదరాబాదు చట్టములో వుండికది మేము దానిని తిసివేశాము తీసివేసి, ఏమన్నామంటే – కట్టలుకట్టి, వర్షాకాలములో పారే నీటిని ప్రజలు ఉపయోగించుకుంటే, ఆ భూమిని dry అన్నాం మరొకటి, ఏ పనరులైతె అయిదు మానాలకంటె తక్కువగా నీటిని యిస్తాయో ఎక్కువ ఉపయోగకరంగా ఉండవో అది కూడా dry అన్నాం బావులనుండి సేద్యం చేస్తే dry అన్నాం. దీనివిషయంలో మా గౌరవ సభ్యులు చాలా వాదించినారు. మాకు ఎకరాలంటె ఎక్కువగా dry అవుతుంది, అందువల్ల అత్య రూపాయలు ఆదాయం వస్తుందని ఒకరు, 90 వేల రూపాయలు వస్తుందని మరొకరు పన్నెండు వేలే వస్తుందని యింకొకరు అన్నారు. ఎంత ఆదాయం వస్తుంది అనే విషయమును అలా అట్టిపెట్టి, తెలంగాణా చట్టమునకు మేము వ్యతిరేకముగా చేశామా, లేదా అను విషయమును మీ దృష్టికి తెస్తాను తెలంగాణా చట్టములో రేగడి భూములకు సంబంధించి పదిమిదకరాలకంటె ఎక్కువ, పదిమిదకరాల కన్నె తక్కువ, ఎరకా భూములకు పదకొండింటి పదిమిదకరాలకంటె ఎక్కువ, అంతకు తక్కువ అని ఈ విధంగానాలుగు విభాగాలు చేశారు. అయితె అందులో బావులనుండి సేద్యం చేస్తే అది dry లోకి వస్తుందా, లేదా? వర్షజలాలను కట్టలు కట్టి సేద్యం చేస్తే అది dry లోకి వస్తుందా, రాదా? అనునవి నిర్వచించబడలేదు. మేము యిందులో నిర్వచించినాము. అప్పుడు అంధ్ర తెలంగాణాల రెంటికి కలిసి ఒకే బిల్లు తెస్తున్నాము కనుక ఇక్కడ స్పష్టం చేయవలసి వచ్చింది. తెలంగాణాలో ఉండే నియమాలే లేవు. ఈ తరగతికంటె తక్కువ వున్న భూములన్నీ wet అని అంటున్నాడు కాని dry land లో సమానంగా భావించబడుతున్నాయి. తెలంగాణాలో ఈ ఆదాయం కంటకు తక్కువ వుండేది wet land గా తెలేలేదు. ఈ ఆదాయం పంటకంటె ఎక్కువ వుండితేనే wet గా భావిస్తారు. దానిలో నీరు తీసుకొని wet cultivation చేస్తున్నప్పటికి dry గా ఉండే నిర్ణయించారు. తెలంగాణాలో వర్షపునీటిని కట్టలుగా కట్టుకొని, ఆ నీటితో సేద్యం చేసినా రేగ్ అన్నాడు. దీనిని గురించి తెలంగాణాలో పూర్వం నియమాలను పరిశీలించి మార్పులు చేశాము.

«چونکہ یہ تسلیم کیا جاتا ہے کہ بنجر کے پانی پر حسبی رواج حاصل ہوتا ہے اور سرکاری محصول قائم کرنا درست نہیں ہے اور مذکورہ کی گئی تمام زمین ۱۴-۱۰-۱۲ مطابق ۱۷-۱۰-۱۲ اسمعیلی سنہ ۱۳۲۱ ف مسوح کی گئی ہے جس کے ذریعہ حکم دیا گیا کہ بنجر کے پانی سے قابل اراضیات سیراب ہوں تو سالم دھارے کا سہ ربع لیا جانا چاہئے۔ نیز اگر یہ بنجر بھی بنجر کے پانی سے سیراب ہوں تو کوئی محصول وصول کیا جانا چاہئے»۔

ఇది సీలింగ్ నిర్ణయించేప్పుడు [illegible] వెట్ లో ఉంటున్న వాటిని కూడా dry assessment [illegible] land reforms [illegible] గురించి ఒక circular ఇచ్చారు వాటిని wet లోనికి [illegible] కారణాలు చూపించి, Land Commission కూడా ప్లేస్ చేసింది వాటిని wet rate [illegible] బడుతున్నది Notification No 52/2-8 1954 లో బాగుపడ్డ [illegible] చేయబడుతున్న వానిని wet లో చేర్చకూడదు, Dry లోనే చేర్చాలని అని ప్రభుత్వం ప్రకటించింది. ఆ ప్రకారం Land Commission కూడా అంగీకరించింది ఈ విషయం వారి రిపోర్టులోని page No 194 లో ఉన్నది తెలంగాణాలో మొత్తము వెట్టమొదటినుంచి dry లోనే ఉన్నాయి. కనుక ఇప్పుడు dry చేయవలసిన అవసరం లేకపోయింది అదే ఇందిలో స్పష్టంచేశాము. అట్లా స్పష్టం చేసినందువల్ల యీ బిల్లు మంచిగా ఉన్న సందర్భం తీసి పోతే దుర్వినియోగం చేస్తున్నది, ఎవరికీ ఉపయోగం లేదు అనడం కాదు. తెలంగాణాలో ఏ భాగము dry క్రింది ఉన్నదో తెల్సుకోకుండా, ఏ నీటి వనరుల క్రింద wet cultivation చేసినా అది dry అవుతుందనే భ్రమలో వుండి ఈ పట్టం మంచిదనుకుని, యీ బిల్లు చేర్చడం ఎంత నమ్మశక్యమైనదో నాకు అర్థం కావడం లేదు. తెలంగాణాలో dry అనేది ఆచారమయిముగా లేదు తెలంగాణా చట్టమును ఒప్పుకున్న తరువాత దీనిని అమలుపరచడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను

ఈ wet land గురించి మనవిచేయవలసిన అవసరమున్నది తెలంగాణాలో మంచి wet land అయితే కుటుంబ పరిమితి 8 ఎకరాలన్నారు. తగం నంబరు (1) అయితే 8 ఎకరాలన్నారు ఇప్పుడు తెలంగాణాలో 8 ఆణాల పంటకంటె ఎక్కువ పండేవై తే 8 ఎకరాలన్నారు. ఇక్కడ వేక్ ఫసలీ, మూసరీ ఫసలీ అనేది కూడా స్పష్టం చేశారు. ఒకేపంట పండే భూమి చెడ్డగా ఉంటుంది, రెండుపంటలు పండేది మేలుగా ఉంటుంది అనడం చాల పొరపాటు, భూమి చెడ్డగా ఉంటవచ్చు,

ఆరం సంబు ఎక్కువ వుండవచ్చు తెలంగాణాలో 8 అణాల పంటకంటె ఎక్కువ పండేదానికి అణాల లెక్క తక్కువ వుండవచ్చును ఒక ఎంట పండేదీ 16 అణాల పంట వుండవచ్చును రెండు ఎంటలు పండినంత మాత్రాన అది శ్రేష్టమైన భూమి కాదు ఈ సిద్ధాంతం సరైనది కాదనే అనుభవంవల్ల తేలినది తెలంగాణాలో వున్న సిద్ధాంతాన్ని మిత్రులు అంగీకరించారు సక్రమంగా చేయాలనే ఉద్దేశంతో కొన్ని మార్పులు చేశాము ఈ విషయం ఒక్క మిత్రుడు కూడ చెప్పలేదు 27 ఎకరాలు అని నిర్ణయించిన తరువాత దానికి సమానంగా ఎక్కువ సారవంతమైన భూమికి ఎక్కువ ఎకరాలు పెట్టాము అలా సరిగా చేసారా లేదా అనే విషయం లేదు ఎకరాల సంఖ్య 27 కంటె ఎక్కువ వున్నది అంటె నేను కూడ అంగీకరిస్తాము హేమూపా ప్రకారం 27 ఎకరాలతో సమానంగా ఉన్నప్పుడు యిక్కడ 100 ఎకరాలున్నా, 50 ఎకరాలున్నా, 200 ఎకరాలున్నా సక్రమంగానే ఉన్నదని చెప్పటకి తప్పదు సక్రమంగా లేదని వాదించడానికి ఎక్కడా అవకాశం లేదు. తెలంగాణాలో ఒక ఫసలీ అనే శబ్దం వాడారు ఇక్కడ అది వాడకుండా తరము అనే శబ్దం వాడారు దీనికి ఒట్టి పదో అవాంతరమున్నదని వారు భయపడవచ్చు. కాని, అవాంతరమేమీ లేదని నేనింతకుముందే మనవిచేశాను ఇది భూమి మంచి చెడ్డలను బట్టి వుంటుంది రెండుమూడు ఫసలీలకు నీరు వచ్చినా భూమి చౌడు భూమి అయితే ప్రయోజనం ఏమి ఉంటుంది? ఎంట ఏమి ఏడుస్తుంది? మంచి సారవంతమైన భూమి అయితే ఒక ఫసలీకి నీరు వచ్చినా మంచిగానే ఏడుస్తుంది. కనుక ఫసలీలను బట్టి మంచిచెడ్డలు నిర్ణయించే అవకాశం లేదు. ఏవిధంగానైతే నేమి తెలంగాణాలో అమలు జరిగింది. ఇప్పుడు యీ 27 ఎకరాలనేది మన ఒక్క రాష్ట్రంలోనే ఉన్నదా, మనం ఎక్కువ పెట్టినామా అని ఆలోచిస్తే భారతదేశంలోని ఇతర అనేక రాష్ట్రాలకంటె మనం తక్కువ పెట్టామని నేను మనవిచేస్తున్నాను. ఇక్కడ 27 ఎకరాల సీలింగు పెట్టాము అన్నింటికంటె మంచి భూమి అయితే ఇతర రాష్ట్రాలలో సీలింగు ఎట్లా పెట్టారో మనవిచేస్తాను. అస్సాం రాష్ట్రంలో 50 ఎకరాలు సీలింగు పెట్టారు బీహారు, రాష్ట్రంలో 30 ఎకరాల నుండి 80 ఎకరాలు సీలింగు పెట్టారు బొంబాయి రాష్ట్రంలో రు. 3600 అని అన్నాడు కాని ఎన్ని ఎకరాలు అన్నది ఇంతవరకు నిర్ణయించలేదు. కాండ్ కమిటీ నిర్ణయిస్తుంది. మధ్యప్రదేశ్ లో 30 ఎకరాలు అని నిర్ణయించారు. మద్రాసులో 30 ఎకరాలని నిర్ణయించారు. మైసూరులో రు. 3600 లు అని అన్నారు కాని ఎంత భూమి అనేది నిర్ణయించలేదు. మైసూరులోను బొంబాయిలోను రు. 3600 లు అని అన్నారు కాని ఇంత భూమి అని నిర్ణయించలేదు. మేమూ రు. 3600 లకు వెళ్ళవచ్చాము. పంజాబులో 30 ఎకరాలు, బొంబాయిలో 30 ఎకరాలు, రాజస్థాన్ లో 30 ఎకరాలు, ఉత్తర ప్రదేశ్ లో 30 ఎకరాలు, మైసూరులో 30 ఎకరాలు, ఆంధ్ర ప్రదేశ్ లో 30 ఎకరాలు, హైదరాబాదులో 28 ఎకరాలు, కేరళలో

22¾ ఎకరాలు సీలింగుగా పెట్టారు కేరళలో 15 ఎకరాలు పెట్టాము. ఒక్క కాశ్మీరులోను, కేరళలోను మాత్రమే మనకంటె తక్కువ సీలింగు పెట్టినట్లు కనిపిస్తుంది కేరళలో తక్కువగా పెట్టినప్పటికి అక్కడి ప్రభుత్వం పరిణామం ఏమైనదో అక్కడి ప్రజలు ఎంతవరకు అంగీకరిస్తున్నారో చూస్తూనే వున్నాము. లాండ్ రిఫారమ్స్ వచ్చిన తరువాత నేను స్వయంగా కాశ్మీరు వెళ్ళిచూచాను.

*శ్రీ పాలపాల గోపాలకృష్ణయ్య (నర్సాపేట) :– మంత్రిగారు కేరళ బిల్లు గతి ఏమైనదని అంటున్నారు. అక్కడ ప్రభుత్వం పడిపోయింది. కాని బిల్లు మాత్రం పడిపోలేదు, బిల్లును నిన్ననే accept చేశారు ఏవో కొన్ని క్లాజులను కొట్టు అన్నారు. కాని 15 ఎకరాల సీలింగును ఆబ్జెక్ట్ చేయలేదని మంత్రిగారికి జ్ఞాపకం లేదేమో!

శ్రీ కె. వి రంగారెడ్డి :– నాకు బాగా జ్ఞాపకం ఉంది వారికే జ్ఞాపకం లేదు, ప్రభుత్వమే పడిపోయిందన్నాను; నేనేమి అన్నాను?

శ్రీ బి ఎల్లారెడ్డి :– ప్రభుత్వం పడిపోయిందంటే భూములు కావాలన్న వారు వ్యతిరేకిస్తేనా – ఎవరు వద్దు అంటే పడిపోయింది?

శ్రీ కె వి రంగారెడ్డి :– ఎవరు వ్యతిరేకిస్తే పడిపోయిందో వారికినాకు తెలుసు. పడిపోయిన ప్రభుత్వాన్ని మరల తీసుకురాలేము. వచ్చిన ప్రభుత్వాన్ని మరల పోగొట్టలేము. మనకు సంబంధం లేదు, ఎందుకు చర్చ? ప్రభుత్వం భిన్నమైన ప్రజల ఉద్దేశం ఏమి ఉందనేదానికే నేను చెప్పాను. అంతకంటే నేను ఎక్కువ విషయాలు పోరలచలేదు. కాశ్మీరుకు కేరళకు చూచి భ్రమపడవలసిన అవసరం లేదు. కాశ్మీరు భూములను వీరులకు ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదు. వారికి ఉట్టర వుంటే వారికి ఇస్తాము అన్నారు; వాయ తీసుకున్నారు. నేను పోయినప్పుడు ఏమిట్రయ్యా' అని అడిగితే షోరపాటు అయినది, తొందరపాటులో వేరేమాట అన్నారు. దానిని సవరించాలని కూడా అన్నారు. అంతమాత్రం అది చేసేవాళ్ళకి భాష్యమైనదని అనుకోవడం పొరపాటు. వీరవాళ్ళకి అక్కడ భూమిని పంచిపెట్టలేదు. ఈ నెలరోజుల మన ఖారీఫ్ దేశంలోని ఆన్ని రాష్ట్రాలలో ఉన్న దానికంటె తక్కువ సీలింగు పెడితే అది చిక్కు అవుతుంది అనేవిషయం చిన్నపిల్లవాడిని అడిగినా చెప్తాడు. ఇతర రాష్ట్రాలలో పెట్టిన సీలింగుకంటె మేము ఎక్కువ పెట్టలేదు. తెలంగాణాలో కొద్ది భాగం వుంటుందని అంటున్నారు కదా! దానికంటె ఒక్క inch కూడా ఎక్కువ పోలేదని స్పష్టపరుస్తున్నాను.

శ్రీ జి. నరసయ్య :– ట్రస్టులో మొత్తం అని అన్నారు.

శ్రీ కె వి రంగారెడ్డి – గ్రడ్డిలో మొల్ల అని ఇపుడు మార్చుస్తున్నారు చాల సంతోషంగా చెప్పారు ఇంతకు పూర్వం గౌరవ సభ్యులందరూ, తెలంగాణా బిల్లు చాల బాగాఉంది, 'అదేఉండాలి; అదేఉండాలి' అని చెప్పినారు అందుకే నేను మనవి చేస్తున్నాను. తెలంగాణా బిల్లు యాక్టు అయి 10 సంవత్సరాలైనవడి అమలులో జరుగలేదంటే కొన్ని అవాంతరాలవల్ల జరుగలేదు, అప్పుడప్పుడు మార్పులు జరిగాయి, ఆంధ్రరాష్ట్రం, తెలంగాణా కలిసాయి అందోళన వచ్చింది ఆంధ్ర, తెలంగాణాలు ఎట్లాగా ఒకటి అవుతాయి కాబట్టి ఆంధ్రలో ఇటువంటి యాక్టు లేదు కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత రెండు ప్రాంతాలకు కలిపి ఒక యాక్టు అవసరం అవుతుంది కాబట్టి ఏదోచేసి తరువాత వారికి చిక్కులు కలిగించడం ఎందుకు అని మేమే ఈ విధంగా నిర్ణయం చేసి అమలుచేయకుండా ఆంధ్రప్రదేశ్ అయిన తరువాత వచ్చే ప్రభుత్వానికి వదిలిపెట్టాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – మంత్రిగారికి చాల ధన్యవాదాలు, అసలు రహస్యం ఇప్పుడైనా బైటకు వచ్చింది ఆంధ్రరాష్ట్రం నుంచి ధనవంతులు వస్తారు, వారు వచ్చిన తరువాత దీనిని ఎటూ మార్చుస్తారు అంతవరకు ఆపివేస్తే సరిపోతుందనే సంగతి ఇపుడైనా చెప్పినందుకు మరోసారి ధన్యవాదాలు

శ్రీ కె వి రంగారెడ్డి – తురకల సామెత ఒకటి ఉన్నది – "బిల్లికేఖాజ్జే చిచిడ్డే" అని, ఎవరి స్వప్నంలో వారి భాజాలే ఉంటాయి. వారు అట్లా అనుకోవచ్చును నేను సమని అనుకున్నానంటే అందరికి యోగ్యమైన బిల్లు సమర్థంచదని అనుకున్నాను. వారు ఆ విధంగా అనుకుంటే వారి కర్మానికి నేను ఏమి చెప్పను?

Temporary Chairman – Interruptions లేకుండా ఉండాలి

శ్రీ కె. వి. రంగారెడ్డి – తెలంగాణా బిల్లుకు ఈ బిల్లుకు ఏమీభేదం లేదు. రెండూ ఒకటే. "ఏ" క్లాసు భూమి ఎకరాలు పెట్టి తక్కిన భూములు అందుకు సమానమైన ఆదాయం వచ్చే విధంగా పెట్టలేదు. ఇది ఒక విషయం మేమెవరి ఇతర భూములకు ఎక్కువ ఆదాయం వచ్చేదని ఒక్క గౌరవసభ్యుడు కూడా చెప్పలేదు. అలా చెప్పినట్లయితే ఇపుడు కూడా అలా లిఖితపూర్వకంగా కావలసిన ఎమెండు మెంటు అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరూ కూడా ఆ లేకంగా చెప్పలేదు. ఏమెండుమెంటు సంతర్పణతో చెప్పినా సరియైనది అంగీకరించడానికి ఏమి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను. ఒక్క విషయం మాత్రం గౌరవ సభ్యులు చెప్పిన ముఖ్యాంశాలు నేను కూడా చూచాను. తెలంగాణా బిల్లులో లేవని కొత్తది ఏదో ఒకటి ఉండాలని వచ్చినవారు, దేనినీ పెట్టుకోడానికి ఏమీలేదని తెలంగాణా బిల్లులో ఉంది. కాబట్టి అవసరమైన పెట్టుకోవలసిన దేమీ అవుసరంలేదు కూడా ఉంది.

అయిదు మాసాలకంటె తక్కువ నీరు వస్తుంటే dry అవుతుందని కూడా ఇందులో పెట్టాము ఇది తెలంగాణా యాక్టులో పెట్టలేదు దీనిని గురించి ఎమెండు మెంట్సు తెచ్చినప్పుడు న్యాయమైనంతవరకు వీటిని అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను తెలంగాణాకు సంబంధించిన విషయం ఇది తెలంగాణా సభ్యులు ప్రత్యేకంగా దీనిని ఆలోచించి ఒక నిర్ణయానికివస్తే, అంగీకరించడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను

శ్రీ బి ఎల్లారెడ్డి — ఈ విషయంలో తమ అభిప్రాయం ఏమిటో వింటే బాగుంటుంది.

శ్రీ కె వి రంగారెడ్డి — నేను చెబితినిందా! తెలంగాణా యాక్టులో లేనిది ఇది. అందరికి ఇష్టం లేకపోతే తీసివేయడానికి సిద్ధంగా ఉన్నాను అని చెబితిని. సమంజసమని అనుకునే బిల్లులో పెట్టాము అందరికోరకే చూచాము అందరూ అవసరము లేదని అంటే తీసిపారవేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు ఈ బిల్లు ప్రకారంగా 500 ఎకరాలు సీలింగువచ్చే అవకాశం వుంది, లక్ష రూపాయలు వచ్చే అవకాశం ఉంది అని గౌరవ సభ్యులు చెప్పారు. అది బిల్లుచూచి చెప్పారో, లేదో! చిన్న శ్రీ సక్షప్తంలో చూచివచ్చి చెప్పారో!

శ్రీ జి. ఎల్లమంద రెడ్డి — Family definition, family holding, ceiling area, exemptions— నాలుగూ కలిపితె లక్ష వస్తుందో, రెండు లక్షలు వస్తుందో తమరే చూడండి కావాలంటే నేను లెక్క చేసి చెబుతాను.

శ్రీ కె వి రంగారెడ్డి — నేను చెప్పేది పూరా వింటే మధ్యలో అనే అవ సరం లేకుండాపోతుంది. సీలింగు వల్ల 500 ఎకరాలు వస్తుంది, లక్ష రూపాయలు వస్తాయి అన్నారు. నేను అంగీకరిస్తాను. లక్ష మినిమం 10 లక్షలుకూడా రావచ్చు ఒక జమిందారుకు 600 ఎకరాలతోటి లక్షకంటె ఎక్కువే రావచ్చును. కొందరు వ్యక్తుల అకు ఎవరికైనా తోటలు వుండగా వుంటే వారికి exemptions పోను ఎక్కువే రావచ్చు. షుగర్ ఫ్యాక్టరీ క్రింద ఎక్కువ భాగం వుంటుంది. లక్షకంటె ఎక్కువే ఆదాయం రావచ్చు, లక్ష అని హద్దు ఎక్కువ చెప్పారు.

శ్రీ బి. ఎల్లారెడ్డి — లక్ష అనడం అన్న లక్షలు అనాలి.

శ్రీ కె. వి. రంగారెడ్డి — సీలింగు వల్ల 500 ఎకరాలు వస్తుందని అనడం సామాన్య ప్రజానీకానికి కొంత భ్రాంతిని కలిగించడం అవుతుందని మనవి చేస్తున్నాను, అలా అనకండి— ఎవరి దగ్గర ఎన్ని ఎకరాలు ఉన్నాయో, మరి ఫ్యాక్టరీ క్రింద ఎక్కువ భాగం ఉంటుందో అటువంటి వాళ్ళకి వస్తుంది అనండి, ఎందుకంటే సీలింగు

ఆదాయము మీద పెట్టలేదు. నేను ఆ విషయానికి కూడ వస్తాను. భూమి మీద సీలింగు పెట్టినారు కనుక ఆదాయము ఎంతయినా సంపాదించవచ్చు. ఒక భూస్వామికి 10 ఎకరాల భూమి ఉండి వ్యవసాయం చేస్తూ, ఇతర వృత్తులు చేస్తూ సరిపడ్డానికి 10 వేల రూపాయలు ఆదాయము సంపాదించవచ్చు. ఎందుకంటే వారి ఆదాయము మీద సీలింగు పెట్టలేదు. "అయ్యా సీలింగువల్ల వేల రూపాయలు వస్తాయి" అంటే ఎవరికి వస్తాయి? అతడుపుండితో ఇద్దరికో ఒకనికో వస్తాయి. అటువంటివాడు పుండుకూడా ఎన్నో వ్యాపారాలలో పెట్టుబడిపెట్టేవాళ్ళలో పిల్లాలు ఉండవచ్చు, పన్నాలాల్ ఉండవచ్చు, బాల్డియాలు ఉండవచ్చు. కాని వ్యవసాయం చేసేవారిలో ఒకరిద్దరు ఉంటే దుఃఖించడం ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఆదాయముమీద సీలింగు పెట్టినప్పుడు ఆవాదం వినికిడిస్తుంది కాని భూమి మీద సీలింగు పెట్టినప్పుడు ఆ మాదం వినికిడిరాదు. ఆ విషయం మనవుడకూడదు. అందుకని మొదట కొన్ని సూచనలు చేస్తాను. దరిద్రం పంచడానికి కాదు సీలింగు; దరిద్రం పంచడానికి కాదు భూసంస్కరణలు. వ్యవసాయం చేసేవారికి సౌకర్యములు కలిగించడానికి గాని యితరత్రా కాదు. ఇంకొక విషయం మీరు చాల మాటలాడినారు మిత్రులు "ఇదివరకు ఆదాయంమీద సీలింగు ఉండె కళా వెంకటరావుగారు కూడ ఆదాయంమీద సీలింగు పెట్టినారు రంగా రెడ్డి గారు వచ్చి భూమి ఎకరాలమీద సీలింగు పెట్టినారు" చాల కొంచెం మంచి వారు అని గట్టిగా చాలమంది చెప్పినారు. ఇందులో ఎంత యథార్థం ఉన్నదో ఎంత మోసపాటు ఉన్నదో, ఆజేషణకు అవకాశం ఉన్నదేమోనని ఎన్ని విధాలు అలోచించినా లేశమంతైనా ఆజేషణకు అవకాశం లేదని తోచుచున్నది. ముందరనుండి ఇప్పుడే నేను చెప్పాను భారతదేశంలోని మొత్తం రాష్ట్రములలో కాసి, కళా వెంకటరావుగారి బిల్లుల్లోగాని పూర్వపు హైదరాబాదు స్టేట్ చట్టంలో గాని ఆదాయముమీద ఎక్కడా సీలింగు పెట్టలేదు. ఆదాయము కొలత పట్టడం మొదలుపెట్టారు. 2,600 రూపాయల ఆదాయము నవ్వే ఎకరాలను మాత్రమే నిర్ణయించుకువచ్చారు. అక్కడకూడా ఎకరాలమీదే సీలింగు ఉంది. గౌరవ సభ్యులు ఇంకొకటి చెప్పినారు 54 ఎకరాల family holding dry నిర్ణయించినారన్నారు. 54 ఎకరాలు నిర్ణయించారని చెప్పుటంటే ఆదాయముమీద నిర్ణయించారనడంలో అర్థం ఏమిటో తెలియదు. మేము కూడా 2,600 రూపాయలు ఆదాయము వచ్చే భూమిమీద సీలింగు పెట్టినాము. వారుకూడ అదే అంటున్నారు. ఇతర రాష్ట్రములలో అదే అంటున్నారు. ఒకవేళ మైసూరు రాష్ట్రములలో 2,600 రూపాయలు ఆదాయము వచ్చే ఎకరాలను నిర్ణయం చేస్తాం అన్నారు. Land Commission నిర్ణయించలేదు. ఏ state లో మాట్లాడినట్టుకి భూమి మీద సీలింగు చేయలేదన్నారు గాని ఆదాయం సీలింగ్ పెట్టలేదని. ఆదాయమీద సీలింగ్ పెట్టడంవల్ల నిన్నే వ్యవసాయం చేసుకుంటూ మీరుకూడా ఆలోచించుకోవాలి. సీలింగు వల్లనే మేము ఆదా

యంమీద సీలింగ్ పెట్టడానికి మాటవరసకి ఒప్పుకున్నాను అనుకోండి. హైదరాబాదు రాష్ట్రంలో, ఇతర రాష్ట్రములలో ఆదాయంమీద సీలింగు పెట్టినారని అంగీకరిస్తే దాని పరిణామం ఏమవుతుంది? 3,600 రూపాయలు ఆదాయము వచ్చే భూమి ఇచ్చినారు అనుకోండి అందులో బావి కట్టుకొని కాలువలు త్రవ్వుకుని సారవంతం చేసి 3,600 రూపాయలకంటే పైగా ఆదాయం తెచ్చుకుంటే ఆదాయంమీద సీలింగుఉంటే, 3,600 రూపాయలకు పైన ఉన్నదానిని ప్రభుత్వంస్వాధీనం చేసుకోవలసి వస్తుంది. కనుక ఆదాయముమీద సీలింగుపెట్టినారనడం శుద్ధతప్పు అది ఈ బిల్లుయొక్క భావము కాదు, ఉద్దేశ్యము కాదు, అర్థము కాదు అని మనవి చేస్తున్నాను. ఆదాయమును కొలతబద్దగా 3,600 రూపాయల ఆదాయము వచ్చే భూమి ఎన్ని ఎకరాలు వచ్చునో నిర్ణయించి యివ్వడము కోసం పెట్టినారు ఎకరాలమీద సీలింగు వస్తుంది కాని ఆదాయముమీద సీలింగు రాదని మనవి చేస్తున్నాను. అయితే ఈ విధముగా ఆదాయమీద సీలింగు అనేది పెట్టలేదని అందువల్ల చాల నష్టం కలిగిందని ఏ అభిప్రాయములు తెలుపబడినవో అవి సరియైనవి కావని మనవి చేస్తున్నాను. భూమి పంచి పెట్టడానికి దొరకదు అంటున్నారు. పంచి పెట్టటానికి దొరకదు అంటే అర్థం ఏమిటో తెలియలేదు. వారెవో సామెత చెప్పినారు. దానినిగురించి తరువాత చెబుతాను. పంచిపెట్టడానికి దొరకదు వారంధరు అమ్ముకుంటున్నారన్నారు. వారు అమ్ముకొనడంవల్ల మన శ్రమ తగ్గుతున్నది. దానికి ఎందుకు దుఃఖ పడవలెనో అర్థంకాదు. ప్రభుత్వము ప్రతిఫలము ఇచ్చి తీసుకొనవలెననే శ్రమ తప్పించి వాకే తాము ఉంచుకోకుండా పంచివేస్తున్నారో, ధర్మముఇచ్చి హీబా చేస్తున్నారో వనియత్ చేస్తున్నారో దానికొరకు ఎందుకు దుఃఖం చాలో అర్థం కాలేదు

(శ్రీ బి. భద్రయ్య:— మంత్రివర్గం చేసినండి?

(శ్రీ కె. వి. రంగారెడ్డి:— తరువాత చెబుతాను ముందు ఇది విచారించి భూమి పంచిపెట్టిన తరువాత ప్రభుత్వం డబ్బు యిచ్చి తీసుకుని పంచిపెట్టే అవకాశం లేదని దుఃఖపడవలసిన అవసరం లేదు. వారు ఒకవిషయం చెప్పినాడు. అత్త తనిసమయంలో బిడ్డగాడు వస్తే తోడబుట్టిన బిడ్డను తనని చెప్పుగా అంతలో వచ్చిన అత్తగాడు బిడ్డగాని చెనుకకు పిలిచి బిడ్డను చేయడానికిగాని, లేదు పామ్మని చెప్పడానికిగాని కోడలికి అధికారంలేదని అత్తగారే బిడ్డగానికి పామ్మని స్వయంగా చెప్పిన కథ చెప్పినాడు. కోడలు తనంతకి తాను పంపుకోడానికి అధికారం లేదని అత్తగారి వలె ప్రభుత్వం భూమి తీసుకొని పంచిపెట్టవచ్చునా? అట్లు చేసే హక్కు ప్రభుత్వం చేయవలెనంటున్నాను. దీనిలోని విశేషం ఏమిటో నాకు అర్థం కాలేదు. ఇది కేవలం తెలియనితనం ప్రజాస్వామ్యమును తెలియకపోవటమున పట్టుకోడానికి వెను

తన్నారని మనవి చేస్తున్నాను తెలంగాణా బిల్లుకంటే ఇందులో మిగతా సీలింగు తక్కువ చేసినామని మనవి చేస్తున్నాను తెలంగాణా లో పమున్నర కొంత ఖర్చులతో నీటి ఒనరులను సిద్ధము చేసుకున్న దానివల్ల ఏ wet సెర్వ్యం అవుతుందో అది సీలింగులో dry గానే ఎంచవలసినదన్నారు. ఆంధ్రలో ఎట్లా వుండి తెలియదు తెలంగాణాలో అనేక రకములున్నాయి వరంగల్లులో, ఖమ్మంలో చాల వున్నాయి కొంతంగా సిద్ధం చేసుకున్న వాటక్కింద వున్న wet land అంతా dry గానే ఎంచి సీలింగు పెట్టబడినది చానిని ఈ బిల్లులో తీసివేశాము ఎందుకంటే కొంతం సిద్ధం చేసుకున్నారు కనుక సర్కారువారు dry కిస్తు అనుకున్నాం, wet ఇస్తు తీసుకోలేదు కొంతం పెట్టుకోడంవల్ల అది సరిపోయింది ఇది పంటనుబట్టి ఉంటె కనుక చాంట్లోఉండే పంట ఎంత పస్తుందనే విషయం సీలింగు కొరకు చూడవలసి ఉన్నది వారూ సొంతంగా కట్టుకున్న చెరువయినా, ప్రభుత్వం కట్టిన చెరువయినా భూమి పంటలో భేదం ఉండదు. సొంతం కట్టినదని తక్కువ ఉండదు, ప్రభుత్వం కట్టినదని ఎక్కువ ఉండదు రెండింటిలోను సమానమైన పంట పండుతుంది, అందు కని wte లోనే చేర్చవలసినదని చానికంటే కొంత మార్పు వచ్చిన విషయంకూడా గౌరవ సభ్యులు దృష్టియందు ఉంచుకోవాలి. దేవాలయ భూములను exemption చేయకూడదు, వాటి కౌలుదారులను తొలగించకూడదు భూములు వారికి స్వాధీనం చేయాలన్నాము, హైదరాబాదు చట్టములో దేవాలయ భూములను exempt చేయబడి ఉంది. ఇందులో exempt చేయ బడలేదు. "కళా వెంకటరావు గారు రక్షిత కౌలుదారులకు హక్కు ఇచ్చారు, ఈ బిల్లులో తీసివేశారు" అన్నారు. కళా వెంకటరావుగారి బిల్లులో రక్షిత కౌలుదారుల విషయం ఉన్నది అన్నది కొంత పొరపాటు అందులో రక్షిత కౌలుదారు అనే శబ్దమే లేదు నేను వచ్చిన తరువాత రక్షిత కౌలుదారు తెలంగాణాలో ఉండడమేమిటి, ఆంధ్రలో లేకపోవడమేమిటని నేనే తెచ్చాను. కళా వెంకటరావు గారి బిల్లులో ఆశబ్దమే లేదు, వారు పొరపాటున ఆ విధముగా అన్నారు. మేము రక్షిత కౌలుదారును తీసివేయలేదు. ప్రత్యేకంగా పెట్టినాము. దేవస్థానం భూములకు ఇనాం భూములకు కౌలుదారు చొక్కులు హైదరాబాదు చెన్నైలో లేవని మేము ప్రత్యేకంగా పెట్టినామని మనవి చేస్తున్నాను

శ్రీ పి. ఎల్లారెడ్డి:— ఆంధ్రలో రక్షిత కౌలుదార్లులేరు, అక్కడవి, తెలంగాణాకి కలిపి పెట్టడములో శక్తుడ లేకుండా చేస్తారని నా అభిమానము.

శ్రీ కె. వి. రంగారెడ్డి:— గౌరవ సభ్యులతో అనేక సార్లు చర్చించాము. హైదరాబాదు చట్టము మీ వద్దవుంది, ఈ బిల్లు తెచ్చాము. సెలక్టు కమిటీ వేశాము, చర్చలు చేశాము, చానివి చూసుకోకపోతే ఎంత కాలమైనా చేసే ఉపన్యాసాలు అవసరం లేకుండా

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :– హైదరాబాదు Old Act యొక్క కాపీవుంది ఇప్పుడు మనమిందు ప్రవేశపెట్టిన బిల్లువుంది కాని మంత్రిగారు చెప్పే బిల్లు ఏదో మాకు రాలేదు. Strictly circulated to the Congress members. We are not congress members

శ్రీ కె. వి. రంగారెడ్డి :– అవునండి. హైదరాబాదు చట్టములో old, new అని రెండు చట్టములు లేవు ఒకటే శాసనంవుంది.

శ్రీ బి. ఎల్లారెడ్డి :– మారు కొత్తగా తీసుకొని రాగోతున్న కౌలుదారు బిల్లు మధ్యలో వుందో అది మా దగ్గరలేదు అది ప్రచురములో వుందో మాకు తెలియదు. మంత్రిగారు మా దగ్గర వుందని అంటున్నారు. మాకు తెలియని విషయాన్ని తెలుసునని చెపితే ఎట్లా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :– అంతవరకు మీరు చెబితే నాకు అభ్యంతరంలేదు. మేము కొత్తగా తెచ్చే బిల్లును Gazette publication కొరకు పంపించాము. అది 15వ తేదీన ఇక్కడ ప్రవేశపెట్టబడుతుంది. అప్పుడు మీకు వస్తుంది. హైదరాబాదు చట్టము ప్రకారం కౌలుదారులకు వున్న హక్కులు భూస్వాముల మీద వున్న నిర్బంధాలు తొలగిపోతాయని అనుకోవడం గురించి మనవి చేస్తాను. కొత్త బిల్లు మీకు రాకుండా రాకపోయి, వచ్చినప్పుడు చూద్దురుగాని, ఇప్పుడు వారిహక్కులు తొలగిపోయే అవకాశముందా లేదా అని ఆలోచించలేదని అంటున్నారు Tenancy బిల్లు హైదరాబాదులో ఏదయితే వున్నదో అది కొత్త బిల్లు వచ్చేకదా cancel అయ్యేది. అంతవరకు ఈ హైదరాబాదు చట్టము అమలులో వుంటుంది హైదరాబాదు వారు మునిగిపోతున్నారని అనడానికి అవకాశము ఎక్కడ వుంది?

శ్రీ బి. ఎల్లారెడ్డి :– కళా వెంకట్రావుగారు ప్రవేశపెట్టిన బిల్లులో ఈ విషయము చేర్చారు. ఇది Act అయి అమలులోకి వచ్చేవాటికి రక్షిత కౌలుదారులు ఎవరయితే వుంటారో వారందరకు భూములను పట్టాదారులుగా పరిగణింపబడుతారు అని చేర్చడము జరిగింది. దాన్ని ఇప్పుడు ఈ మంత్రిగారు తీసివేశారు అంటే కొత్త బిల్లును తీసుకొని వస్తున్నామని అంటున్నారు. ఈలోపున అది [illegible] అయిపోవచ్చింది. అమలులోకి కూడా వచ్చింది. అమలు జరిగే వచ్చేలోపల ఎవరయినా [illegible] రక్షిత కౌలుదారుల హక్కులు రక్షిత హక్కులు లేకుండా చేయడానికి [illegible] తెలియదు. దానిని కూడా దృష్టిలో పెట్టుకొని మీరు తీసుకొనివస్తే కౌలుదారులకు కొంత రక్షణ కల్పించవచ్చు.

శ్రీ కె. వి. రంగారెడ్డి :– నేను చెప్పేది [illegible] వినాల్సింది. హైదరాబాదు జనాభాలో [illegible] కౌలుదారులు [illegible]

భూమ్యాలు అంటున్నారు పోపని నేను అంటున్నాను ఎందుకు పోపు అంటే హైదరాబాదు ఆక్టు cancel అయ్యేవరకు హైదరాబాదు ఆక్టు అమలు జరుగుతుంది దీనిప్రకారం హైదరాబాదు ఆక్టు cancel అవటం లేదు ఈ Act అమలులోకి వస్తూనే తెలంగాణా కౌలుదారు automatic గా పట్టాదారులు అయిపోతారని ఇందులో వుండె దానిని ఎసపెశాము దానిని తీసివేసిందుకుపల్ల గౌరవ సభ్యులకు నష్టమేమి వుంది? సీలింగు బిల్లుకు కౌలుదారుల రక్షణ చట్టమునకు ఏమీ సంబంధము లేదు తెలంగాణాలో సీలింగు చట్టము కౌలుదారీచట్టము రెండూ కలిపి ఒక చట్టముగా వుంది ఇప్పుడు దాన్ని వేరుగా చేసినందువల్ల కౌలుదారుకు సంబంధించిన బిల్లు తీసుకొని రావలసి ఉంటుంది [illegible] సీలింగు బిల్లుగా పెట్టవలసి వచ్చింది. అది Law Department opinion ప్రకారం ఆ విధముగా పెట్టేటేకాని మేము కొన్ని తీసేసి కొత్తగా కొన్ని పెట్టింది ఏమీ లేదు అయితే గౌరవ సభ్యులు ఆ బిల్లు చూడలేదని అంటున్నారు కనుక ఆ విషయాన్ని విడిచిపెట్టి మాట్లాడుతాను Tenancy Bill దాని స్థానములో అది వున్నప్పుడు కౌలుదార్ల హక్కులు ఎట్లా పోతాయి? ఒక గౌరవ సభ్యుడు మాట్లాడుతూ రంగారెడ్డిగారు తెలంగాణావాండ్ల హక్కులు కాపాడేందుకు ప్రయత్నము చేసేవారని ప్రసిద్ధి వుంది అందుచేత ఇందులో తెలంగాణా ఆక్టు ప్రకారము పోయిన హక్కులన్నింటిని తిరిగి ఇప్పించేటందుకు ప్రయత్నము చెస్తున్నారు అని అన్నారు కేవలం చట్టము తెలుసుకోకుండా అన్నమాటలు కాని చట్టము తెలుసుకోవ్న తరువాత ఆవిధముగా మాట్లాడే అవకాశం లేదని గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను "ప్రభుత్వము ఇప్పుడు పదై కే భూమి పంచుతున్నదో అట్టి 2½ ఎకరాలు తరి, లేకపోతే 5 ఎకరాలు కుమ్మి ఇవ్వాలని అడుగుతున్నది. భూస్వామికి ఎంత అయితే సీలింగు పెడుతున్నారో దానికి ఇంతకన్న ఎన్నో రెట్లు ఎక్కువగా పెడుతున్నది అని అన్నారు. ఇంత భేదము తెలుసుకోకుండా మాట్లాడడము వాకు ఆశ్చర్యం కలిగించింది మేము ప్రభుత్వ భూములు ఏ వెలితేకుండా భూమిలేని వారికి కొంత అయినా భూమి దొరకవలెనని నియమిస్తున్నాము. భూస్వాముల భూముల మీద సీలింగు పెట్టి వారి స్వంత భూములను లాగుతున్న విషయమి దాయె! భూమిలేని వారికి భూమి ఇచ్చి వృత్తి కల్పించినది అదాయె, ఈ రెండూ ఎట్లా సమానమవుతుందో నాకర్థము కాలేదు. ప్రభుత్వమువారు సీలింగు పెట్టి భూమిని తీసుకొనే అవకాశము లేదు అని అన్నారు. వారే పంచుకొంటారు. చాల సంతోషమైనమాట. ఉదాహరణకి Land Reforms Bill ను ప్రకారం పెట్టి ఆ సీలింగు కంటె ఎక్కువగా వున్నే భూమిని వారు నియమించిన సమయములోపల న్యాయముగా అమ్ముకోవలసినది అక్కడి వారికి అవకాశమిచ్చాము. భూమిలేని వారలకు అమ్ముకోండి అని ఒక condition పెట్టాము. దీనివలన భూమి అంతా ఒకే స్వాధీనములో వుండకూడదనే ప్రయత్నమున్నది. భూస్వాములు భర్తీచేసి

ముగా ఇచ్చినానరే, లమ్మినా నరే ఏవిధముగా అయినా సరే వాడు పెట్టిన సీలింగు కంటె ఎక్కువ వుండకూడదని నిర్ణయించారు కాని అది ప్రభుత్వం లాక్కొని ఇవ్వవలెనా లేక మధ్యవర్తులు లాక్కొని ఇవ్వవలెనా అనే నిర్బంధాలు లేవని మనవిచేస్తున్నాను. భూమి అంతా ఒకరి వ్యక్తిగతే ఉన్నట్లయితే ఉప్పత్తి దెబ్బ తింటుందనే ఉద్దేశముతో ఈ విధముగా సీలింగు పెట్టబడుతోంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ సీలింగు ఇంత అయితే బాగా భూమి పంచడానికి వస్తుంది లేక పోతే రాదు అని అంటున్నారు హైదరాబాదు అక్టు ప్రకారము ఖమ్మంలో అమల్లోకి తెస్తుకొన్న రూల్సు తే అక్కడ కొన్ని లక్షల ఎకరాలు వస్తుందని అనుకొన్నాము కాని చివరకు 5, 6 వేల ఎకరాలకంటె ఎక్కువ రాదని తేలింది సీలింగు తక్కువ పెట్టినంతమాత్రాన భూమి దొరికిందయ్యా, సీలింగుపైన భూమి దొరకకుంటే ఎప్పుడూ దొరకదు, దొంగకోటట్లు వుంటే దొరుకుతుంది, అని నేను అంటే మంత్రిగారు భూమి దొరకలేదని అంటున్నారు ఏవిధముగా దొరకదు, ఏవిధముగా దొరకదు అని ప్రతి సభ్యులు అదేపాట పాడడం మొదలుపెట్టారు నేను అన్నది స్వల్పమైన విషయం. ఈ తక్కువ పెడితేనే దొరకటంలేదంటే యింకా ఎక్కువ పెడితే దొరుకుతుందనటంలో అర్థం లేదు. సీలింగు పరిమితికి భూమి దొరకటానికి సంబంధంలేదు. ఎంత పరిమితి పెట్టినా భూమి పంపకం అవుతుంది. గౌరవసభ్యులు కొందరు తోటుల్ని పాలు సీలింగునుండి తప్పించుకోవచ్చుకదా అన్నారు ఆంధ్రలోని వివరాలు నాకే తెలియవు కాని తెలంగాణాలో మొత్తం 9 జిల్లాలలోను తోటులు గలవారు 100 మంది కంటే ఎక్కువలేరు

శ్రీ బి. రామారెడ్డి :- ఇప్పుడు కొత్తగా తోటలు వేసి సీలింగు నుండి తప్పించుకోవచ్చుకదా!

శ్రీ వెంకటరంగారెడ్డి :- ఇప్పుడు కొత్తగా తోటలు పెట్టి సీలింగు నుండి తప్పించుకోవటానికి వీలులేదు. అదే విషయం చెపే చెప్పాలనుకొంటుండగా గౌరవసభ్యులే అడిగినందుకు సంతోషము. ఆ సెక్షన్ను సరిగా అర్థం చేసుకోలేదు. ఈ ఆక్షేపణ వచ్చివుండేది కాదని నేను మనవిచేస్తున్నాను. సీలింగు పెట్టిన తరువాత తోటలు వేసినవుడు ఆ తోటలు సీలింగు క్రింద భూములలోనే పరిగణించి, ఆదివరకు వున్న తోటలనే లెక్కలోకి తీసారు. కొన్నిటిని సీలింగు పెట్టిన తరువాత తోటలు వేసే కాలని సీలింగు లో వదిలివున్నది భూమిలోనే చేసుకోవలసివస్తుంటుంది. మిగిలిన మూడు ప్రభుత్వం తీసుకొంటుంది. వీటి కోటలు వేసుకొనే అవకాశం మేము ఇవ్వడము. సీలింగు గల వ్యక్తి అధీనములో ఇప్పుడు ఎన్ని తోటలు వున్నవో అన్ని వుంచుకోవచ్చు. అంతకు మించి తోటలు వేయడానికి వీలులేదు. ఇప్పుడు వున్న తోటలు ఎన్ని ఎకరాలు వున్నవో ఎవరు చెప్పాలి? దాని వ్యవహారాంతం తెలిసినవారెవ్వరూ అట్టా చెప్పరని నేను భావిస్తున్నాను. ఎవరైనా వచ్చినచో మోసపూరిత తోటలు వాటి తోటలు కానుకోవడానికి చాలా కాలం

వడుతుంది ఎంతలు కష్టపడి సీట్లు తెచ్చి ఎన్నో పనులు చేయాలి అందువల్ల అనుభవం గలవారెవరూ లేట్లా చెప్పరు

శ్రీ ఎన్. వి. కె. ఎర్రిస్వామి :— "తోటలు" అని పిలవటానికి చెట్లు ఎన్ని సంవత్సరాలు పెరిగివుండాలి ?

శ్రీ కె. వి. రంగారెడ్డి — సభ్యులకు అనుకూలంగా చెబుతాను—చిన్న మొక్క నాటినా తోట అని పిలవటానికి కనీసం ఒక సంవత్సరం రావాలి

శ్రీ బి. ఎల్లారెడ్డి — పొంతలు ప్రిన్సి మొక్కలు పెట్టగానే "తోట" అని అనవచ్చు కదా !

శ్రీ కె. వి. రంగారెడ్డి :— ఇవాళ మొక్క పెడితే 8 దినాలకు చచ్చిపోతుంది.

శ్రీ బి. ఎల్లారెడ్డి :— మంత్రిగారికి అనుభవం లేదేమో ! మొక్క పెట్టిన పిదప 8 రోజులకు ఎండిపోతుందంటే నాకు ఆశ్చర్యంగా వుంది

శ్రీ కె. వి. రంగారెడ్డి — ఎల్లారెడ్డిగారి ఇంటి ప్రక్కనే మా తోటవుంది. లేనిపోని కారణాలను బలపర్చటానికి యదార్థమైన విషయాలకు వ్యతిరేకంగా చెప్పటం చాలా తప్పు. నాకూ తోటలు వున్నాయి అవి ఎల్లారెడ్డిగారి ఇంటి ప్రక్కనే వున్నాయి వాటిని ఆయన చూస్తూవుంటారు.

శ్రీ బి. ఎల్లారెడ్డి :— 8 రోజుల్లో ఎండిపోతుందంటే అర్థం లేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి — ఇక, exemptions గురించి మనవి చేస్తాను. Land reforms కు సీలింగు ఎంత ముఖ్యమో exemptions కూడా అంత ముఖ్యమే, సీలింగు పెట్టి exemptions లేకుండా వుంటే ఉత్పత్తి దెబ్బతింటుందని ఆలోచిస్తే తెలుస్తుంది. ప్లానింగ్ కమిషన్ వారు కూడా గట్టిగా సీలింగు exemptions ఈ రెండు ఒకదానికొకటి విడదీయరాని భాగాలని స్పష్టంగా చెప్పారు. దానికి కొందరు సభ్యులు, కళావెంకటరావుగారి కాలంలో పెట్టలేదు కదా ! ఇప్పుడు ఎందుకు పెట్టాలన్నారు. కళావెంకటరావుగారి కాలంలో పెట్టని మాట నిజము. కాని అవి పెట్టకపోతే ఆది చిల్లు పడని ప్లానింగు కమిషన్ వారు చెప్పారు. నేను మనిషిని అయిన తర్వాత ప్లానింగు కమిషన్ వారు మన్ను పిలచి ఈ రెండూ తప్పనిసరిగా వుండాలని చెప్పారు. దానిని మేము అంగీకరించాము. దానిలో ఎంత యదార్థం వున్నదో కూడా మనం విచారించాలి. తోటలను exempt చేయకపోతే అవి పూర్తిగా ఈనే పొయ్యే అని ఆలోచించాలి. తోటలను పోషించటానికి, పరిరక్షించటానికి అందరూ మోక్షాలు కావు కొందరే

ఆ దానికి యోగ్యులుగా వుంటారు ఒకవేళ తోటలను విభజిస్తే నీటివనరులను భూస్వామి వుంచుకొని నీటివనరులేని భాగాన్ని బీదవారికి ఇస్తే వారిని నీటివనరులను సిద్ధం చేసుకొని చెట్లను కాపాడండి అని చెపితే ఏమి ప్రయోజనం? గౌరవ సభ్యులు చెప్పవచ్చు "ప్రభుత్వమే నీటివనరులు కల్పించాలి, డబ్బు ఇవ్వాలి, పశువులు కొనుక్కోటానికి డబ్బు ఇవ్వాలి" అని చెప్పటం బాగానే వుంటుంది కాని అది ఎంతవరకు సాధ్యమో గౌరవసభ్యులు ఆలోచించాలి ఇప్పటికి ఎన్నో చిక్కులు వస్తున్నాయి ప్రతి భూమి లేని బీదవానికి భూమిని ఇవ్వటమే కాక ఇవన్నీ ఏమకూర్చటం అంటే ఎంతవరకూ సాధ్యమో ఆలోచించాలి తోట అయితే తప్పని సరిగా మరుసాడు ఉదయమే నీరుకావాలి, బావి అయినా ప్రవ్వాలి లేదా కాలుషద్వారా నీరు తెప్పించుకోవాలి వర్షాకాలం కాకపోతే మొక్క 10 దినాలలో ఎండిపోతుంది ఒక తోట పోయిందంటే అది National wealth కే దెబ్బ తోటలవల్ల మనకెన్నో లాభాలు వున్నాయి ఒకసారి పండకపోయినా రెండో సంవత్సరంలో వేసుకొందాం అనుకొనేపీకావు తోటలు ఒకసారి వేస్తే 20, 30, 40 సంవత్సరాలవరకు వుండాలి కనుక వాటికి నష్టంరాకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిది కనుక వాటికి తప్పకుండా exemption ఇవ్వవలసిన అవసరం వుందని నేను మనవిచేస్తున్నాను.

అయితే ఇందులో ఎన్నింటికి అయితే exemptions పెట్టారో వాటి అన్నింటికి exemption అవసరమవునా కాదా అనేది ఒక్కొక్కటి విడదీసి పరిశీలించి నట్లయితే, దానికి అవసరమే అని గుర్తించ గలుగుతారు ఉదాహరణకు Sugar factories విషయము తీసుకొండి. మనదేశములో sugar కు ఉన్న అవసరము ఎంతో అందరికీ తెలుసు. ఈ మధ్యనే sugar దొరకక ఎన్ని ఇబ్బందులు ప్రజలు పడుతూ వచ్చారో అందరికీ తెలుసు Cooperative సంస్థల ద్వారా సరఫరా చేయమంటే అక్కడ దొరకడములేదు, ప్రభుత్వము ప్రత్యేకంగా దుకాణములు open చేయాలని, లేకపోతే కలెక్టర్ద్వారా సరఫరా చేయాలని, ఈ మాదిరిగ అనేక complaints సూచనలు వచ్చినవి. ఇలాంటి అవసరమైన వస్తువు దొరకక పోతే ప్రజలు పడిన బాధలు తెలుసు, ప్రజలకు పట్టంట నిర్బంధములు లేకుండా సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వున్నది. Sugar factories కు చెరుకు పండించి అమ్మితే గాని Sugar తయారై మనకు అందుబాటులోకి రాదు. దానికి పీలింగు పెట్టిన వాళ్ళకారకు, తయారైన చక్కెర బాంకర్ శోషణము వల్ల బ్యాగులు ఎన్నో ప్రజలు పడవలసి వస్తుంది. అటుల కొలది, కోట్ల కొలది బ్యాగుల్ను బర్మా నుంచి పెట్టిన పాకిస్థాన్ నుంచి దొరకకపోతే అవి అన్నీ మూల పడుతాయి. ఇలాంటి సీయమములు, నిబంధనలు Sugar ప్రొడక్షన్లో పెట్టకపోతే ఇంకా మనకు Sugar factories ఎవరు పెట్టుకుంటారు? ఇది మనకు

ఎక్కువ అవసరుండె వస్తుపు గనుక, దీనికి సీలింగు పర్వాటు చేయలేదు అందువల్ల exemption పర్వాటు చెయడము జరిగింది Sugar factory వారికి ఏష్టము కట్టుకుండా, వారికి రక్షణ ఇవ్వడము అవసరమని ప్రభుత్వం భావించి exemption ఇవ్వటానికి ఒప్పుకున్నది ఈ ఫాక్టరీలకు బాగా ఆదాయము వస్తుంది గదా దీనికి exemption ఎందుకు అంటే, అందులో బాగా ఆదాయము రాదు మేరు చార్లు ఉంటారు ఎచ్చిన లాభము తలా కాస్త పంచుకుని పోతారు మేమ్లు ప్రికారియు చేసినరు ఇవ్వబడుతుంది పంచదార చెరుకు పేసే భూములలో ఒక్కొక్కచోట ఎక్కువ పండవచ్చు, ఒక్కొక్కచోట తక్కువ పండవచ్చు, అందువల్ల రక్షణ అవసరము ఈ విషయమును గురించి ప్లానింగు కమీషనువారు ఆలోచించినప్పుడు, అన్ని sugar factories కు exemptions ఇవ్వడము అనవసరమని ఒక తేదీ నిర్ణయించి, ఆ తేదీకి ముందు ఉన్న factories కు మాత్రము ఇస్తాము అని మేము అన్నాము. దానికి వారు ఒప్పుకొనలేదు. తేదీ నిర్ణయించనక్కరలేదు. అలాగువ చేస్తే ఇది ముందు factories ఏర్పడవు అందువల్ల exemption అనేది అందరికీ ఇవ్వండి అని వారు గట్టుదలతో చెప్పారు అందువల్ల ఈ factories సంబంధించిన భూములకు exemption ఇవ్వడము జరిగింది ఇందును గురించి మరొక విషయము కూడ ఉన్నది దానికి నేను నిన్ననే సమాధానము చెప్పాను Sugar factories కు total exemption ఇవ్వకపోతే ఈకమంది భూములన్నీ తోటలుగ తయారు చేసుకొని ఒక్క ఎకరముకూడ మిగలకుండా చేస్తారని అన్నారు. దీనికి నేను మనవి చేసేది ఏమిటంటే, ఒకసారి సీలింగు పెట్టిన తరువాత, ఆ సీలింగు క్రిందకు వచ్చిన భూములోనే పెట్టుకుంటారు అప్పుడు ఇలాంటి ప్రశ్నకు అవకాశమే ఉండదు సీలింగును మించిన భూమి ఏ భూస్వామివద్ద ఉండనేఉండదు. అంతకంటే ఎక్కువ భూమిని ఆక్రమించుకోటానికి అవకాశమే ఉండదు అందువల్ల ఆ ఆక్షేపణ సరియైన దిగాదు గౌ॥ సభ్యులు మాట్లాడుతూ తోటలు అంటే నిర్వచనము చేయాలని అన్నారు బహుశ ఇలాంటి భయముతోనే వారు ఆ విధముగ అన్నారు అనుకుంటాను. వారికి ఆక్షేపణ ఏమిటంటే, ఇకముందు అన్ని భూములు తోటలుగ మార్చి, వేలకొలది ఎకరాలు exempted lands క్రిందకు వచ్చేటట్లు ఆక్రమించుకోవచ్చని ఉన్నారు. ఆలాంటి అవకాశము లేనేలేదని నేను మనవి చేస్తున్నాను. అలాంటి అవకాశము లేనప్పుడు ఇలాంటి నిర్వచనముతో పనిలేదు. ప్రస్తుతానికి ఉన్నట్టుంటే తోటలకు నిర్వచనము కావాలంటే చెప్పవచ్చు. పది ఎకరములుగల భూమిలో అక్కడ ఒకటి, అక్కడ ఒకటి పది చెట్లను వాటి, యది వారు తోట అనే అంటే అది తోట క్రిందకు రాదు. తోటకు పుండవలసిన పరిస్థితులు ఉండాలి. ఇక్కడ ఒక చెట్టు అక్కడ ఒక చెట్టు పెట్టి తోటఅంటే అది తోట క్రిందకు రాదు.

ఉపాధ్యక్ష, Commercial crops అంటే చేయగా వచ్చే రాబడి చేయగల అక్కడక్కడ మొక్క అక్కడ ఇక మొక్కడేమో, అది చేయగల్గ భూమి, Commercial

cial crops ను పండించే భూమి అంటే చాలదు Commercial crops అంటే ఏమిటో నిర్వచనం చేశాము Exemption చేయబడెతోట ఎట్లా వుండాలంటే ఒక ఎకరములో యిన్ని చెట్లు అని ఉండాలి దానికి నీరు సప్లయి అయ్యే కాలవలు మళ్లుండాలి కాని అక్కడ కొద్దిగా మొక్కలు నాలుగు పెట్టి యితర విధముగ నేద్యము చేసుకొంటూ, గట్టుమీద కొబ్బరిచెట్లు పెట్టి యిది తోట అని అంటే ప్రయోజనము లేదు అది తోటక్రిందకు రాదు అలాంటిదానిని తోట అని చెప్పటానికి నేను సిద్ధముగ లేను అలాంటివి ఉంటే, తోటలు కావు అని చెప్పటానికి నాకేమీ ఆక్షేపణ లేదు

మిస్టర్ స్పీకర్ — ఇదివరకు ఉన్న తోటలేనా? క్రొత్తగా వేసేవికూడానా?

శ్రీ కె వి రంగారెడ్డి - ఇదివరకు ఉన్నవి కొత్త వేమో (Interruption)

మిస్టర్ స్పీకర్ — ఆ మాటలు ఈ బిల్లులో వ్రాయవలసి వుంటుందేమో!

శ్రీ కె వి. రంగారెడ్డి — బిల్లులో "తోటలు" లనిఅన్నాము. కాని ఇదివరకు ఉన్న తోటలకు సీలింగు పెట్టే అవకాశమే లేదు. ఎందుకంటే సీలింగు పెట్టిన తరువాత ఆ సీలింగుకు సంబంధించిన భూముల విస్తీర్ణము తోపలనే తోటలు పెట్టుకుంటారు. కాని మిగిలినదానికి వర్తించవే వర్తించవు కాబట్టి యిప్పుడు ఉన్న తోటలు, ఎక్కడనో కొద్దిగా గట్టుమీద చెట్లుపెట్టి, దానిని తోట అని అనటానికి వీలుండదు కాని ఒకవేళ మన మిత్రులకు భయము ఉంటే, అట్లా అంటారేమో అనుకుంటే దానిని స్పష్టము చేయవచ్చు

శ్రీ బి ఎల్లారెడ్డి — అది సరిగా నిర్వచించటానికి ఫలానా తేదీలోగా ఉండే తోటలకే ఇది వర్తిస్తుందనిఅంటే బాగా ఉంటుందిగదా. ఆ విధముగ చేస్తే మంచిదని అధ్యక్షులవారుకూడా అన్నారు. కాబట్టి ఆ విధముగ చేస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి — అవసరమే లేదని నేను అంటూంటే, ఆ విధముగ పెట్టితే బాగా ఉంటుందని అంటే ఎట్లా? అక్కరవేలేదని అన్నప్పుడు అది పెట్టడము అనవసరము. కాని ఒక్క విషయము గుర్తించాలి. ఇప్పుడు ఉన్న తోటలకు మధ్యమధ్యలో నేద్యం చేసేవి, తోటలక్రిందకు వస్తాయా అని అంటే అలాంటివాటివి నిర్వహించము చేయవచ్చు

తరువాత compensation ఇచ్చే విషయములోకూడా ప్రతిపక్ష సభ్యులు చాలామంది ఆక్షేపణ చేశారు. కొందరు మిక్కువ చెల్తారని, మరొక పార్టీవారు తక్కువ అని అన్నారు. అంతే యిందులో రెండు భాగములు ఉన్నవి. కమ్యూనిస్టుపార్టీ సభ్యులు compensation take వాళ్ళు చక్కువ అని అన్నారు. గ్రామాల్లో పార్టీవారు వాళ్ళు తక్కువ అని అన్నారు. ఇందులో ఏది సరియైనదో వారికే తెలి

యాలి కాని ప్రభుత్వము చేసినది న్యాయమనే భావించి, అది అందరినీ సంతృప్తి పరచగలదు అనే అభిప్రాయముతో ఆ విధముగ పరిహారము చేసినది అది ఎక్కువ కాదు, తక్కువకాదు ప్రభుత్వము చేసినది న్యాయమనిమనవి చేస్తున్నాను

ఇకపోతే Land Acquisition Act విషయము ఉన్నది [భూసేకరణ చట్టము ఆర్.ఇ.] అని ఉద్దులో అంటారు ఆ Act ను బట్టి పదహారులో మూడురెట్లు సంవత్సరము ఆదాయముమీద ప్రతిఫలము క్రింద యివ్వాలని ఉన్నది లేకపోతే market value compensation క్రింద యివ్వాలని అన్నారు దీనికి ప్రభుత్వము చేసినది ఏమిటంటే, అందులోవచ్చే పంటలో gross incomeను ఎట్టి అంచు సంవత్సరముల ఆదాయము యివ్వాలని అన్నాను దీనిలో ఎంత వ్యత్యాసముఉన్నదో చూడండి అంటే 5 × 3=15 రెట్లు అయినది అంటే మూడురెట్లకంటే పైన భేదం ఉన్నది. దీనినికూడా తక్కువనే అంటే, యిది దాదాపు 1500 రూపాయలు అవుతున్నది 1500 రూపాయలు ఒక్కొక్క ఎకరమునకు compensation క్రింద యివ్వాలని చెప్పాము ఇక మార్కెట్టురేటు చూస్తే ఒక్కొక్క ఎకరమునకు దాదాపు ఆరువేలు అవుతున్నది అందులో నాల్గవ వంతు అని పెట్టాము. అదికూడ తక్కువే అని అంటే, అది చట్టమునకు విరుద్ధము Constitution కు వ్యతిరేకమవుతుంది. Public purpose కోసము అయితే కొంత తక్కువగ ఇచ్చే అవకాశము ఉన్నది గనుక యిచ్చారు తక్కువఅంటే అది నామమాత్రం అని కాదు. కొంతవరకు reasonable గానే ఉండాలని అన్నారు. నాల్గవ భాగం కంటే తక్కువ యిస్తే, అది భిన్నమైనది, న్యాయమైనది ప్రతిఫలం అనిపించుకోదు. అందువల్ల దీనిని గౌరవసభ్యులు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. తరువాత స్వతంత్ర పార్టీ సభ్యులు ఈ compensation rate చాలా తక్కువ అని అన్నారు తక్కువ అంటే మార్కెట్టురేటుకంటే చాలా తక్కువ యిచ్చేమాట నిజమే కాని Public purpose కోసము యిస్తున్నాము గనుక అంతవరకు దీనిని గురించి జాగ్రత్తగానే ఆలోచించి చేశామని మనవి చేస్తున్నాను తరువాత భూమి ఉన్నవారికే ఉండాలని వారు అంటున్నారు ఇది ఆ విధముగ సాగేకాలము కాదు. ప్రపంచములో జరిగే పరిస్థితులుకూడ కొంతవరకు దృష్టిలో పెట్టుకోవాలి ప్రజలందరికీ సమాన అవకాశములు కలుగజేయవలసిన బాధ్యత ప్రభుత్వముపైన ఉన్నదని గమనింప వలసి యున్నది. ఈ విధముగ ఆలోచిస్తే ఈ రేటు ప్రకారము అయితే మనము బిల్లులో ప్రతిపాదించిన గురించి పరిహారము చేశామో, అది ఎక్కువకాదు, తక్కువ కాదు ఇప్పుడు అనిపిస్తుంది. న్యాయమైన రేటేనని మనవి చేస్తున్నాను. మా సభ్యులు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను. కమ్యూనిస్టు సభ్యులు మాట్లాడుతూ అంటే మాము చేసిన ప్రతిపాదనలు వేలాదిమంది చిన్న కమతాలలో ఉన్నారని అన్నారు. యిది ఊరకే కాగితములమీద ఉండేది కాదు, ఆచరణయోగ్యము

కాబట్టి ఈ అన్నాను వైపుగా యింటివాడు ఉ [illegible] అన్నారు కాబట్టి ఇదివరకు మనిషి [illegible] సుందరం పిళ్లైగారు చూపించి ఒక్కొక్కరు గిరిజనులు [illegible] గలుపుకొన్నారు, మిగిలిపోవడానికి వీల్లేదు అని [illegible] అడగా ఎగిరిపోకుండా వీళ్ళ అనుభవంలో [illegible] మనిషి కొనుక్కోవాలంటే, [illegible] లలో కొన్నలనీది భావ్యమని [illegible] తాబట్టి కొనుక్కున్నవారు పేరు అయినప్పటికీ [illegible] కూడా కొనలేకపోతే, చేసే ఎవరు ఉండరు అని [illegible] మాత్రం నేను చెప్పగలను

వైద్యుడు [illegible] ఉండి [illegible] పేషెంటు [illegible] రిమాండులు [illegible] జనంలో అసెంబ్లీలో మనకు సహకారం [illegible] ఎవరు సహకరిస్తే [illegible] ఉండవలెను భూమ్యాలను యిలా పట్టుకోవడం [illegible] న్యాయమో మన ఎమ్మెల్యేలు ఆలోచించవలెను [illegible] ఉపన్యాసాలు [illegible] వల్ల ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను [illegible] చెప్పినారు [illegible] transfer [illegible] యిచ్చుకుండా, [illegible] అన్నారు. [illegible] యిచ్చుకోవాలని [illegible] ఉన్నాము. [illegible] అవలంబించడం [illegible] న్యాయం కాదు [illegible] [illegible] పోయిన్నాడు [illegible] అమ్మకపోతే, [illegible] హక్కు [illegible] [illegible] [illegible]

మైనది కాదని నేను మా మిత్రులకు మనవి చేస్తున్నాను. శ్రీ రోశ్ ఆ పక్షాన తెలంగాణా సభ్యులు చేసిఉన్నారు, కొందరు ఆంధ్రసభ్యులు కూడా చేసిఉన్నారు ఈ బిల్లు ప్రవేశపెట్టడంవల్ల తెలంగాణా వారికి సీలింగు పెంచినట్లు అయివచ్చే చాలా తెలంగాణా భూస్వాములందరు చాలా సంతోషిస్తున్నారని ఎవరైతే యిదగో సీలింగు ఏస్తున్నది, ప్రభుత్వము మా భూములు తీసుకొంటుందని మరీ దురుగానే అమ్మివేసుకొన్నారో వారు ఈ విధంగా సీలింగు పెంచినందులకు చాలా పశ్చాత్తాప పడుచున్నారు అని అనుకొంటున్నారని చెప్పారు ఇది గౌరవ సభ్యుల భ్రమ ఆ బిల్లును బాగా పరిశీలించాలని నేను మనవి చేస్తున్నాను ఎందుకంటే యిప్పుడు ఉండే చట్టము ప్రకారం, యిప్పుడు మేము ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం తెలంగాణావాళ్ళకు భూమి తీసుకొనే విషయానికి మేము ఎక్కడా ఇవ్వలేదు. అది కౌలుదార్ల చట్టమునకు సంబంధించింది, సీలింగు చట్టమునకు సంబంధించింది కాదు, కౌలుదార్లనుంచి భూమి తీసుకోవటం సీలింగుకు సంబంధించింది కాదు, అది కౌలుదార్ల చట్టములో ఉన్నది. తెలంగాణా చట్టములో అది కూడా అందులోనే వుంది. ఇప్పుడు మేము వేరుగా ప్రవేశపెట్టబోతున్న కౌలుదారీ చట్టములో కూడా ఉన్నది, కాని ఈ చట్టానికి సంబంధం లేదు. కౌలుదార్ల నుంచి ఒక inch భూమికూడా తీసుకొనే అవకాశంలేదు అది మేము స్పష్టంగా చెప్పాము. ఈ కౌలుదార్ల చట్టము వచ్చేవరకు తెలంగాణా కౌలుదార్ల చట్టము వుండనే వున్నది. దాని ప్రకారంగా 1954 వాటికే ఆ హక్కు ఎగిరిపోయింది. తీనిని 1950 వరకు బొడిగించి ఉందని అదికూడా అయిపోయింది. ఇప్పుడు 1960 లో వున్నాము. కనుక ఈనాడు ఆ విధంగా మనం కౌలుదార్లనుంచి తీసుకొనే అవకాశం లేదు. ఇప్పుడు వున్న చట్టములో అటువంటి provision లేదు. మేము ముందు తీసుకురాబోయే బిల్లులోకూడా అటువంటి అవకాశం కల్పించలేము. ఒక వేళకల్పించి పెట్టినచో, అప్పుడు ఆక్షేపించవచ్చు. ఈ బిల్లులో మాత్రం అటువంటి అవకాశం లేదు. ముందు తీసుకురాబోయేటటువంటి బిల్లులో కూడా యిప్పుడు తెలంగాణాలో ఉన్నదే పెట్టాము. మన బిల్లు విషయం సభ్యులకు తెలియుటకు గనుక దాని విషయం యిప్పుడు విడిచిపెడతాము. అప్పుడు ఉన్న తెలంగాణా చట్టములో మార్పును అటువంటి అవకాశం లేదు. ఇంకా ఒకటి చెప్పకుండా చెప్పారు. కొందరు తెలంగాణా చట్టములో 1960 లకు సీలింగు పెట్టారు. ఆ విధంగా కౌలుదార్లు కొన్నామని భ్రమలు చేసుకొన్నారని అన్నారు. ఇది యథార్థమేనా? ఎంతమంది ఎవరి దగ్గరకూడా ఈవేళ మీరు వెళ్ళి మాట్లాడినా 1960 లకు మించి కొనలేదు అని చెబుతున్నారు. ఈ బిల్లు ప్రభావంవల్ల అంతా విన్నులు అయిపోతుందని, అంతా కాలువలు అయిపోతుందని అంటున్నారు. మళ్ళీ ఒక్కసారి తిరుగులేని అధికారమున్నదని అంటున్నారు. అది ఏ విధంగా అనుకొన్నాసరే మాకు చట్టము ప్రకారం అయితే ఆ విధంగా ఎక్కడా ఒక చట్టము

ఇదివరకే ఉన్నది వచ్చే బిల్లులోకూడా అటువంటి అవకాశం లేనప్పుడు, పరిస్థితి ఎట్లు తారుమారు అవుతుందో, కౌలుదార్లనుంచి తీసుకొనే అవకాశం ఎక్కడ నుంచి వస్తుందో అదేమీ ఆలోచన చేయకుండా ఎందుకు ఆ విధంగా అనుకొంటున్నారో తెలియడంలేదు ఇప్పుడు తెలంగాణా Tenancy Act ఉండనే ఉన్నది దానిలో అటువంటి అవకాశం లేనేలేదు ఇకముందు పెట్టబోయే బిల్లులోకూడా ఆ అవకాశం లేదు, ఈ విషయం వారు ఆలోచించినట్లు లేదు ఆలోచించి ఉన్నట్లయితే, ఈ విధంగా మాట్లాడేవారు కారని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఆనందరావు :— ఇప్పుడు కౌలుదార్లను బేదఖలు చెయకుండా ప్రభుత్వంవారు ఏమైనా ఉత్తరువులు జారీ చేశారా అని అడ్డుగుతున్నాను

శ్రీ కె వి రంగారెడ్డి :— కౌలుదార్లను బేదఖలు చేయకుండా చట్టమే ఉన్నది తెలంగాణాలో పంచిపెట్టబడిన భూములకు ఇంకా పట్టాలు చేయలేదు, కనుక వాళ్ళను బేదఖలు చేస్తున్నారు అంటే ఆ విధంగా బేదఖలు చేయకూడదని Circular 14 ప్రకారం మేము executive orders కూడా పంపించినాము. కనుక ఆ విధంగా చేయబడదు.

శ్రీ జె. ఆనందరావు :— ఈ సీలింగును అనుసరించి సాదా కాగితాల మీద క్రయకోసి భూములు అమ్ముకున్నటువంటి భూస్వాములు ఉన్నారు. అటువంటి వాటి విషయంలో మళ్ళీ ఆభూములు తీసుకోకుండా వాళ్ళను బేదఖలు చేయకుండా ఉండే దానికి ప్రభుత్వము ఏమి చర్య తీసుకొన్నదో సెలవిస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :— దాన్ని గురించి ఒక Validation Bill రాబోతున్నది. ఇది కేంద్ర ప్రభుత్వం వారితో కూడా బాగా ఆలోచించబడింది. కాస్తాంప్ పేపరులో వచ్చిన సాదా కాగితంమీద వ్రాసిన sale deed వుండినా, register అయినా, కాకపోయినా, stamp వున్నా లేకపోయినా అటువంటివన్నీ valid కావలెనని ఒక బిల్లు తీసుకొని వస్తున్నాము.

శ్రీ జె. ఆనందరావు :— ఆ బిల్లు pass అయి, చట్టము ఆ రూపేణా మీరు వాళ్ళకు గవర్నమెంటు భూములు బేదఖలు చేయకుండా కాపాడుతూ వస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :— ఇదివరకే చెప్పినాము, ఆ validation Bill వచ్చే సెషన్‌లో తెస్తామని, అందులో ఉత్తరువులు పంపించాము. అన్నట్లు కూడా మొన్ననే పంపడం జరిగింది. కనుక ఆ విషయంలో ఏమీ ఇబ్బందులు ఉండకూడదని మనవి చేస్తున్నాను. తరువాత ఈ Tenancy Bill లో ఏ కొన్ని కష్టాలు వచ్చినా వాటిని కూడా చట్టము చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నాము. దానికి ఇన్ని మాటలలో ముగించవచ్చు.

శ్రీ పి. ఆనందరావు – ఉత్తరువులు ఇచ్చామని అంటున్నారు. అవి Revenue Department లో చెల్లుతాయి గాని కోర్టులో చెల్లవుకదా.

మిస్టర్ స్పీకర్ – అందుకొరకే చట్టము చేయబోతున్నారు

శ్రీ కె. వి. రంగారెడ్డి:– General గా అందరు గౌరవసభ్యులు చెప్పిన దానిని గురించి మనవి చేసినాను ఇంకొక విషయం మనవి చేస్తున్నాను

ఈ చర్చలో మొట్టమొదట ఎల్లారెడ్డిగారు మాట్లాడారు పశుగ్రాసమునకు అదనంగా భూమి ఎందుకు యివ్వాలి అన్నారు [illegible] ఆలోచించాలి పాలు ఎక్కువ కావాలని డైరీఫారములు ఎక్కువ కావాలని లక్షలు, కోట్లు ఖర్చుపెట్టి పరిశ్రమలు చేస్తున్నారు. డైరీఫారమ్ పెట్టుటకు అమెరికా వారు 15 కోట్లు సహాయం ఇస్తామంటే మన ప్రభుత్వం కొంత డబ్బు ఇచ్చుటకు ప్రయత్నిస్తుంటే పశువుల తిండికి స్థలంలేకుండ చేస్తామనడం ఎంత బుద్ధి కుశలతో గా సభ్యులు ఆలోచించాలి ఒక వైపు డబ్బు ఖర్చుపెట్టి పశువులను వృద్ధి చేయ మంటారు రెండోవైపు పశుగ్రాసమెందుకు భూమి లేకుండ చేయమంటారు ఇది బుద్ధిహీనత అవుతుందని, బుద్ధికుశలత కాదని చెబుతున్నాను. తప్పనిసరిగా పశువులకు భూమి ఉంచాలి ప్రజలకు పాల అవసరం చాల ఉన్నదనేది మరచిపోకూడదు.

శ్రీ యస్. వి. కె. ప్రసాదు:– గ్రామాలలో గాయకావ్ మాటికి పదివంతులు ఉండవలసినది కలుపుకొని ఈ భూదన వంతు పశుగ్రాసమునకు భూమిని వేర్పాటు చేస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :– వారికి ఇదివరలో అటువంటి భూమి ఉంటే ఇస్తాము, కొత్తగా ఇవ్వము

శ్రీ బి. ఎల్లారెడ్డి :– సీలింగు బోడ ఉండే భూములలో పశువులకు గడ్డి పెంచుకోవాచా?

శ్రీ కె. వి. రంగారెడ్డి :– అయితే పశువుల కొరకు గడ్డి పండించి మనుషులు మాత్ర గడ్డి తింటే ఆ విధంగా చేయవచ్చు. కాని మనుషులకు ధాన్యం కావలెను కదా? కమ్యూనిస్టు సభ్యులు రూ. 3 వేలు ఆదాయానికి సీలింగు పెట్టమన్నారు. ఇక గడ్డికోసము ఎక్కడినుంచి వస్తుంది? అదనపు మనుషులకు ఇన్నీ ఎకరాలు ఇన్ని ఎకరాలు అని వీర్పాటు చేశాము.

శ్రీ బి. ఎల్లారెడ్డి:– ముందు మనుషులకు కావాలికదా

Mr. Speaker :– The Member should draw my attention first. Without my permission, he should not get up.

శ్రీ కె వి రంగారెడ్డి – స్వతంత్రపార్టీ రాజగోపాల్ నాయుడుగారు చెబుతూ కమ్యూనిస్టు యొక్క, కాంగ్రెసువారి యొక్క లీడర్ ఏవ్ ఒకటే అన్నారు ఇద్దరూ ఒకటయి యీ గందరగోళం చేస్తున్నారని అన్నారు వారు ఆవేశము వేసుకొని ఆ మాట్లు మాట్లాడుతున్నారు, వీరు యీ వేషము వేసుకొని అవే మాట్లు మాట్లాడుతున్నారని అన్నారు అది నిజం కాదు కమ్యూనిస్టు, కాంగ్రెస్ ఒకటే అనేది నిజం కాదు; కాంగ్రెసు, స్వతంత్రపార్టీ ఒకటి అనేదీ నిజం కాదు. కాని కమ్యూనిస్టు, స్వతంత్రపార్టీవారు ఒక పని చేస్తున్నారు మేము కాంగ్రెసువారము భూమిమీద నిలబడిఉంటే ఒకరు వేడమటకు, ఒకరు తూర్పుకు లాగుతున్నారు. ఈటు వేడమటకు లాగితే అరేబియాఖాతంలోపడి చచ్చిపోతాము, ఈటు తూర్పుకు లాగితే బంగాళాఖాతములో పడి చచ్చిపోతాము. అందువల్ల భూమిమీదనే సజీవంగా ఉంటాము, అని కాంగ్రెసువారము చెబుతున్నాము. అందువల్ల వారూ, కాంగ్రెసువారూ ఒకటే అని చెప్పుట సత్యము కాజాలదు కాంగ్రెసువారము చక్కని స్థలములో ఉన్నామని, చక్కని మార్గములో పోతున్నామని చెబుతున్నాము.

జమీందారీ అబాలిషన్ సీలింగ్ కలుపుతున్నారు. అది అప్పు అన్నాను. అది బిల్లు తప్పు. జమీందారీ అబాలిషన్ కూడా సీలింగే. జమీందారీల క్రింది ఉన్న భూమిని లాక్కొంటున్నాము. రైతులకు పట్టాలు యిస్తున్నాము. సీలింగ్ అంటే ఒక వ్యక్తికి యింత భూమిఉని ఉండాలి. మిగతాది భూమిలేని వేదలకు యివ్వాలి. దీనికి ఏ పరము వాడినా తత్వము అదే. జమీందారీ అబాలిషన్ అంటుకోడక్కే, పట్టాదార్షిప్ సీలింగు అంటుకోడక్కే, రెండూ ఒకే ఉద్దేశముతో చేయబడినవి. రెండూ దీనికి సంబంధము లేదనుట తప్పు.

మన రాష్ట్రములో రూపాయ వెట్టబడిన భూములు ఉన్నవన్నారు. ఆవి నీళ్ళవ్వము లేకుండా ఉన్నవని. ప్రభుత్వము చేయనివ్వడం లేదని అంటున్నారు. ఇటువంటి భూమి ఎక్కడ ఉన్నదో తెలియుట లేదు. రాజకీయ కారణములకు పనికి రాకుండా చేయడమేనా అంటా. అట్లేమిలేదే ఉన్నది నిజం. ఏదో వేడాపుగా ఉన్నట్లు కనపడుటలేదు. ఊరికే ఉన్నదంటే అదంతకు తీసేసారా అడుగవలసి ఉన్నది. వాటిలో నీళ్ళవ్వము చేయుటకు వీలైనా పనులు చేయుటకు ఉండవలసిన. ఇటువంటివి కాకుండా కాలాలో తెలియకుండానో ఉండకూడదు గాని, అర్థరహితంగా ఉన్నవి చేసి కూడా ఒక సమస్యపరిష్కారమవుతుంది అనుకోవడం పొరపాటు. ఉండవలసిన భూమి ఉంచేటట్లు చేస్తాము. అందువల్ల వ్యవసాయం యోగ్యమైన భూమి నిరుపయోగం అవుతుంది అనుకోవడం పొరపాటు అని చెబుతున్నాను.

(శ్రీ) అత్మగాదాసుగారు ఈ బిల్లుకు అనుకూలంగా చెప్పారు.

(శ్రీ)డి హనుమంతరావుగారు చెప్పినది విన్నతరువాత వారి భూములప్రక్కన తోటలు ఉన్నవని, వారికి వీరికి పడదేమోనని అనుకొన్నాను తోటల మినహాయింపు గురించి ముందుగా చెప్పినారు తిరిగి చెప్పనవసరం లేదు ఈ సీలింగ్ చట్టము తరువాత సి కౌలుదారి చట్టము వెస్తే, యిందులో అనేక చిక్కులు వస్తాయని అన్నారు, అవి ఏమిటో తెలియుటలేదు ఈ భాగము వేరే ఉన్నది. ఆ భాగము వేరే ఉన్నది తెలంగాణా చట్టములో యీ రెండు భాగములు ఒకే చోట ఉన్నవి ఇప్పుడు రెండవ చట్టము కూడ వెస్తాము, వేరులు ఉండవని హామీ యిస్తున్నాను

(శ్రీ) టి. వి. రాఘవులుగారు చట్టానికి అనుకూలముగా మాట్లాడారు.

(శ్రీ) రామచంద్ర రెడ్డిగారు చెప్పినది విన్నప్పుడు వారి దృష్టిలో ఎవరో వ్యక్తి ఉండిఉన్నారని అనుమానం కలిగింది. మినహాయింపులు పెట్టి యీ బిల్లును నాశనం చేశారన్నారు అది ఏమిటో తెలియుటలేదు చక్కెరఫ్యాక్టరీ భూములను మినహాయించి వారు లక్షలాది డబ్బు ఆర్జించడానికి వీలుకలుగజేశారన్నారు ఎక్కువ పంపాదించకూడదని ప్రభుత్వ ఉద్దేశం కాదు ఆటువంటి బిల్లు చేయాలని ఎవరి కోరికా కాదు

(శ్రీ) కొండయ్య చౌదరిగారు ఈ చట్టము అంగీకరించే అవకాశం లేదన్నాడు. దానికి స్పీకరుగారు రూలింగ్ యిచ్చారు కాబట్టి వేను వేరే చెప్పనవసరంలేదు.

(శ్రీ) క్వాలేగారు బిల్లుకు అనుకూలంగా మాట్లాడారు. "తరమ్‌లు, ఆనావారీ పద్ధతి ఆనాడు శిస్తుకొరకు చేశారు; ఆ తరమ్‌లు, ఆనావారీలు, సీలింగ్ కొరకు ఖచ్చితంగా పనికిరావని అన్నారు వారు సెటిల్‌మెంట్ నియమాలు చూసిఉంటే, వారు చెప్పింది సరైనది కాదని వారికి స్పష్టంగా తెలిసిఉండేది భూమి సారవంతమైనదా కాదా ఆ భూమిలో ఎంత ఉత్పత్తి అవుతుంది అన్నది దృష్టిలో పెట్టుకొని శిస్తులు నిర్ణయించారు దానినిబట్టి తరమ్‌లు, ఆనావారీలు నిర్ణయించారు. మంచిగా ఉత్పత్తి అయ్యే భూమిని తరమ్ వెంబరు ఒకటికింద వేశారు. అంతకన్న కొంచెం తక్కువ ఉత్పత్తి అయ్యే భూమిని తరమ్ వెంబరు రెండు క్రింద వేశారు. కాబట్టి భూమిలోని ఉత్పత్తినిబట్టి తరమ్‌లు, ఆనావారీ నిర్ణయించారు. అది కేవలం శిస్తుల కొరకే చేశారనటం సరైనదికాదు. ఈ విషయాన్ని తెలుసుకొంటే, వారే దీనిని స్వయంగా అంగీకరిస్తారు. కమ్యూనిస్టు మిత్రులకు మేము ఎలక్షన్‌లలో సహాయం చేయటంకొరకు జమీందారులకు మినహాయింపు ఇవ్వమన్నారు. మేము అలా చేయదలచుకొంటే వారు అలా చేయకోరితే వారు మినహాయింపు ఇవ్వకుండా, జమీందారులు మాటికి వేలమంది మద్దతుదారులు ఉన్నారు. మాటికి

పదిమంది ఉన్నటువంటి జమీందార్లకు మేము సహాయంచేస్తే, నూటికి 90 మంది ఉన్న వేదవారు కమ్యూనిస్టుల పక్షం ఉంటే, వారికి (కమ్యూనిస్టు మిత్రులకు) సంతోషమే కదా మాటికి పదిమంది యొక్క సహాయం మేము పొందితే నూటికి 90 మంది యొక్క సహాయం మేము కమ్యూనిస్టులకు కలుగజేసినామని అర్థం అవుతుంది. మాకుకూడ దూరదృష్టి ఉన్నది. మాకుకూడ రాజకీయ పరిజ్ఞానం ఉన్నది మేము పదిమంది జమిందార్ల సహాయము తీసుకొని, 90 మంది బిదవారికి వ్యతిరేకులుగా ఉండటానికి ప్రయత్నం చేయలేము. మేము అందరి సహాయం పొందాలని ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి ప్రతిపక్షంవారు కొంచెం జాగ్రత్తగా ఉండవలెనని మిత్రులను హెచ్చరిస్తున్నాను సిద్ధిపేట రాజేశ్వరరావుగారు యీ బిల్లు బాగానే ఉంది అన్నారు "88 — ఇ — సెక్షన్ తీసివేస్తున్నారు, అందువల్ల కొంత మునుగుతుంది" అని వారు అన్నారు. 88 — ఇ — సెక్షన్ తీసివేయలేదు. అది యథాతథంగా అట్లానే ఉన్నది హైదరాబాదు చట్టంలోని యీ క్లాజు యీ బిల్లువల్ల రద్దుకాదు ఆ చట్టంలో ఆ క్లాజు ఎప్పుడూ ఉంటుంది కాబట్టి యీ బిల్లు వల్ల ఆ చట్టంలోని 88 — ఇ — పోదని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. రామకృష్ణారెడ్డి:— మీ కుటుంబంలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి?

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— ఆ కేసులు అక్కడ సూర్యాపేట కోర్టులోనే ఉన్నవని మేము చెప్పలేదు. మొత్తం బిల్లుకింద ఎన్ని కేసులు ఉన్నవి అని చెప్పాను.

శ్రీ వి. లచ్చారెడ్డి:— ఎన్ని వేల కేసులు మొత్తం బిల్లుకింద వీర్లలో ఎన్ని వేలు? ఇక్కడ హైదరాబాదువీర్లలో రెండు వందల కేసులు ఉంటవని అనుకుంటే వారికి ఇరిమ్మరింత వదిలేది. ఇప్పుడు వదిలిపెట్టిన కేసుల్లో

వంద మూ్రలమే ఉన్నవి ప్రభుత్వం దానికి సంబంధించిన రిపోర్ట్స్ తెప్పిస్తున్నాము కేసులు పరిష్కరించకపోతే ఎందుకు పరిష్కరించ లేదని అధికారులను మందలిస్తున్నాము కాబట్టి ఇప్పుడు ఎక్కువ కేసులు లేవు కేసుల సంఖ్య ఎంచతగినదిగా లేదు లక్ష్మీకాంతరావుగారు అనేకమంది రక్షిత కౌలుదార్లు తొలగింపబడుతున్నారు అని అన్నారు. తొలగిస్తే ఏమి చేయవలెను అనేదానినిగురించి ప్రొవిజన్ వారు కౌలుదారీ చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నవి ఒక ఉద్యోగి దగ్గరకు పోవాలి నెమ్మదిగా ప్రకారం భరతఖండ్ పెట్టవలెను అవిధంగా చేస్తూ పెట్టినట్లయితే, ఉద్యోగస్తులు వారిని తొలగించకుండా చేస్తారు ఒకవేళ అప్పటికే వారు భూమి నుండి తొలగించబడినట్లయితే, మళ్లీ వారికి భూమిపై పొజిషన్ ఇప్పించే అధికారం డివ్యూటీ కలెక్టర్స్‌కు, తహశీల్దార్స్‌కు ఉన్నది కనుక, తొలగించబడిన రక్షిత కౌలుదార్లు ఆ ప్రొసీజర్ ప్రకారం చేయవలసి ఉంటుంది. ఉద్యోగస్థులు వారికి న్యాయం కలుగచేయకుండా ఉంటే, దానిపైన రివిజన్ వాక్కు కలెక్టర్‌కు ఉన్నది ఎజ్యుక్యూటివ్ అధికారులు కౌలుదార్లకు న్యాయం చేస్తారో, చేయరో అనే భయంకూడ పెట్టుకోవలసిన అవసరం లేదు పారు హైకోర్టుకుపోయి న్యాయం కలిగించుకొనే అవకాశం ఉన్నది కాబట్టి గౌరవసభ్యులు ఇక్కడ కేవలం ఎట్టి మాటలు చెప్పటంవల్ల లాభం లేదని మనవి చెస్తున్నాను కళా వెంకటరావుగారు తెచ్చిన బిల్లును మార్చి, ఇప్పుడు పనికిమాలిన బిల్లు తెచ్చామని అంటున్నారు. ఫలానా విషయం తారుమారుచేసి, నిరుపయోగం చేశారని ప్రత్యేకంగా ఒక విషయంకూడ మిత్రులు చెప్పలేదు ఆ బిల్లులోకూడ ఆదాయమునుబట్టి సీలింగ్ పెట్టటం జరిగినది. ఆదాయముమబట్టి ఎకరాలలో సీలింగ్ పెట్టమనే ఆ బిల్లులో కూడ ఉన్నారు. ₹,400 కంటె ఎక్కువ ఆదాయం తెచ్చుకోవద్దని ఎక్కడా నిర్బంధం లేదు. ₹,400 ఆదాయాన్ని వచ్చేంత భూమి (ఎకరాలు) నిర్ణయించమన్నాడు గాని, ఆదాయంమీద సీలింగ్ పెట్టలేదు ఆదాయంమీద సీలింగ్ పెట్టామని వారు ఆ బిల్లులో ఎక్కడా చెప్పలేదు మేము ₹,400 తీసివేసి ₹,600 రు. లు పెట్టాము. ఇంకా ఇదివరకు ఉన్న బిల్లుకన్నా కూడ ఇంకా ప్రోగ్రసివ్ బిల్లు చేశామన్నమాట శ్రీ అనంత రెడ్డిగారు ధనవంతులకు లాభం కలుగుతుంది, విదవాదికి నష్టం కలుగుతుంది అని జవరల్‌గా చెప్పారు. ఎం పాగి రెడ్డిగారుకూడ కొన్ని విషయాలు చెప్పలేదు. లక్ష్మీనరసింహారెడ్డిగారు బిల్లును అనుమానంగా మాట్లాడారు. వారు ఒక విషయం చెప్పారు. అది అభ్యంతరం వగైన విషయము. పరిమ్లేషభూమి మినహాయింపు తగ్గించి, జరీ మాని పోవాలి అన్నవి స్పష్టంగా యా బిల్లులో లేదని అన్నారు. ఆ భూమి పీద వారికి ఇచ్చే ఉద్దేశం ఉన్నది. అవిధంగా యీ బిల్లులో స్పష్టంచేయమని వారు అమెండ్ మెంట్ ఇస్తే, అటువంటి స్పష్టత అమెండ్ మెంట్ ను ఆంగీకరించటానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. కొన్ని విషయాలు కొత్త విషయాలు చెప్పలేదు. వేమా రెడ్డిగారుకూడ కొత్త విషయాలు చెప్పలేదు. కోవండ

రామరెడ్డిగారు బిల్లుకు అనుకూలంగా మాట్లాడుతూ ఇప్పుడు యీ బిల్లులో నిర్ణయించిన గ్రెజింగ్ లాండ్ సరిపోదని చెప్పారు సరుకుచెట్లు వేసే భూమినికూడ తోటలలో చేర్చాలని అన్నారు సరుకు చెట్లు ప్రతి సాలుగ్రైదేళ్లకు కొట్టబడుతాయి అది పొయిలో పెట్టే సరుకు గనుక, దానిని తోటలక్రింద చేర్చి, ఎగ్జంప్షన్స్ ఇవ్వటానికి వీలులేదు కృష్ణరాజబహద్దర్ గారు బిల్లుకు అనుకూలంగా మాట్లాడారు మాధవరావుగారు బిల్లుకు అనుకూలంగా మాట్లాడుతూ, కిళా వెంకటరావుగారు తెచ్చిన బిల్లులో వారికి కొంత ఆశ ఉండినదని, యీ బిల్లువల్ల ఆ ఆశ పోయిందని అన్నారు. ఇదివరకు వారికి ఏమి ఆశ ఉండినదో , ఇప్పుడు ఏమి ఆశ పోయినదో వారు తెలియపర్చలేదు వారి ఆశ వారికే తెలియాలి వారి ఆశ ఏమిటో నాకు తెలియదు. తెలంగాణాలో చట్టంచేసి ఎట్లా జమిందార్లను నాశనం చేశారో అట్లాగే ఆంధ్రలో కూడ జమిందార్లను నాశనం చేయాలని అన్నారు. తెలంగాణాలో ఎవరిని నాశనం చేయలేదు. ఆంధ్రలో ఎవరినీ నాశనం చేయటానికి సిద్ధంగా లేమని వారికి మనవి చేస్తున్నాను మేము జమిందార్లను కాపాడుతున్నాము, బీదలను కాపాడుతున్నాము. ఒకరిని నాశనం చేసి, ఒకరిని కాపాడే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను.

భూములన్ని Hindu Law ప్రకారం విభజించుకున్నారు అంతే సంతోషపడవలసిందే గాని దుఃఖపడవలసినది అందులో ఏమీ లేదని మనవి చేస్తున్నాను. సూర్యనారాయణగారు అనుకూలంగానే చెప్పినారు గాని జమిందారులకు 20 ఎకరాలు యిస్తే బీదవాళ్ళకు 2 ఎకరాలుఅయినా ఎందుకు ఇవ్వరు అని అన్నారు. దానిఅర్థం నాకు తెలియలేదు. వారు ఎప్పుడైనా దానిఅర్థం నాకు చెప్పినట్లయితే నేను పంజాయిష్ యిస్తాము. ఇక్కడ అర్థరహితమైన వాక్యం చెప్పినారు కనుక నేమ సమాధానం చెప్పేది ఏమీలేదు. బి. నరసింహారెడ్డిగారు క్రొత్త విషయం ఏమీ చెప్పలేదు డి. రామబ్రహ్మారెడ్డి గారు బిల్లుకు అనుకూలంగా చెపుతూ వ్యతిరేకంగా చెప్పిన వాళ్ళకు చక్కని శబ్దాలతో సమాధానం చెప్పినారు. సి. పి. తిమ్మారెడ్డి గారు అనుకూలంగానే చెప్పినారు. వారికి నేను చెప్పవలసింది ఏమీలేదు. నాపయ్య (స్పీకర్); వారు కూడ కొత్త విషయం ఏమీ మాట్లాడలేదు. రామనాథంగారు అనుకూలంగానే చెప్పినారు, వారు తమ అనుభవాలను చెప్పినారు. అప్పోజిషన్ వాళ్ళందరికీ సమాధానం చెప్పి వివరంగా చెప్పినారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు క్రొత్త విషయాలేమీ చెప్పలేదు. యు. కె.లో ఇంకా ఎంతో ఉండవలసిన అన్నారు. భూములన్ని ఫ్రాగ్మెంటేషన్ చేయవద్దని మేము Ordinance యిచ్చాము అంటే వారు అది కాగితాలమీద ఉన్నది స్థానికంగా తొలగింపబడుతూ ఉన్నారు అని అన్నారు. నేను ఇంతకు పూర్వమే మనవి చేశాను. తొలగించబడుతూ ఉంటే ఇందుకు సంబంధించి provisions ఉన్నాయి, మా అధికారులు వచ్చిన Deputy Collectors

ర్గర application యివ్వవలె. వాళ్ళు విచారించి, తొలగించినాగాని, మళ్ళీ వారికి భూమి స్వాధీనంలో యిస్తారని ఉన్నది. కనుక ఆ విధంగా వాళ్ళు చేయవలసి ఉంటుంది తొలగింపబడ్డవారు మళ్ళీవచ్చే అవకాశం ఉన్నదని నేను వారితో మనవి చేస్తున్నాను వేటు కాపయ్యగారు బిల్లుకు అనుకూలంగా చెపుతూ Estate Abolition తరువాత బ్రైజ్‌తో తోటలు పెట్టినారో వాటికిమాత్రం exemption యివ్వవద్దు అన్నారు. దానికి కారణమేమో అర్థంకాలేదు. ఇప్పటున్న వాటికి exemption యివ్వవలె ననుకొన్నప్పుడు ముందు పెట్టేవాటికి exemption యిచ్చే ప్రశ్నే ఉండదు ఎమించారీ ఎబాలిషన్ తరువాత పెట్టినా, ముందు పెట్టినా తోటలు అనేటట్టయితే వాటికి exemption యివ్వవలసి వుంటుంది కొలుభూమి సీలింగ్‌లోకి రాదు అని పెట్టినందువల్ల ఎంతోభూమి కౌలు క్రింద వుండి ఎక్కువ టికి దానిమీది ఆదాయం తీసుకునే అవకాశం వుంటుంది. తద సీలింగ్ తనకు వుండగా కొలుభూమిమీద ఆదాయం వస్తుంది, అది సరైనది కాదని వారు అన్నారు. అట్లాచేసే నిజంగానే సరైనదికాదు. కౌలు భూమిమీద ఎప్పటికి ఆదాయం వస్తుందనేది నమ్మకంలేదు. కౌలుభూమి కౌలుదారుకే పట్టా అవుతుంది. కనుక కౌలుభూమి తిరిగివచ్చే సమస్యనే లేదు అందుచేత దానిని సీలింగ్‌లో చేర్చలేదని మనవి చేస్తున్నాను. జ నాగేశ్వరి రావుగారు రి ఎకరాల కోబ్బరి తోటలో రు. 3,600 ఆదాయం వస్తుంది కనుక ఈ సీలింగ్ చాలా ఎక్కువ, కాబట్టి పెంకట్రావుగారు పెట్టిన exemptions బ్రాసుకొన్నాయి అనీఅన్నారు. Exemption యివ్వవలెనా, లేదా అనే విషయం గురించి మొదటినుండి మనవి చేశాము. రి ఎకరాలలో రు. 3,600 వస్తుందన్నది వాళ్ళకు స్వంత అనుభవం లేదు. కాని స్వంత అనుభవం వున్న గౌరవ సభ్యులు ఎంతోమంది వున్నారు. నాకు తెలిసినంతవరకు ఒక ఎకరాలలో రు. 3,600 ఆదాయం వస్తుందనే విషయం సరికాదు. ఒకవేళ రు. 3,600 వచ్చినా వాటిని exempt చేయవద్దనడం దానికి ఎంత ఆదాయం వస్తుందనే విషయం మనం ఆలోచించవలసి వుంటుంది. అప్పుడు అది exemption లోకి పోతుంది. సీలింగు క్రిందకు రాదు. శ్రీ కె. వి. వెంకటరావుగారు తెలంగాణా వారు కనుక తెలంగాణా మీద అరోపించినందు చామకూరరావుగారు ఉండి అంగా చేసినారు. వారు బాగా తెలిసినవారు బాగా విషయాలు తెలిసినవారు, వారు మీరు దానివి తలగారెడ్డి కారుమూరు నివాసి అప్పుడుకూడా తలగారెడ్డి పూర్తి చేసినాడు. వారు బాగా తెలిసినవారు కనుకనే వారి అక్కడ గవర్నమెంటుకాళ్ళు ఎక్కడ వచ్చి చాలా పెద్ద పెద్ద భూములు యిప్పించినారు అని అన్నారు. వారి తెలిసినంతవరకూ చెప్పారు. మీరు మాట్లాడినప్పుడు గవర్నమెంటు వారు, ఎంతో పెద్ద పదవులలో వుండి ఎంతో బాధ్యతగల పదవిలో వున్నారు, చట్టాన్ని చేసే మీరు ఇట్లా మాట్లాడితే ఎట్లా? మీరు చట్టాన్ని చేసేవారు

యిక్కడకు వచ్చినప్పుడు ఏదో మాట్లాడేటందుకు నా దగ్గరకు వచ్చినారు. "మీ సీలింగ్ బిల్లు నేను చూసినాను" అని అన్నారు Wet land ఎకరకు నెనుచాల మార్పులు తెచ్చినాను అని అంటే "అవును అప్పుడు మనం అనుభవం లేక తొందర పడి ఏదో చేసినాము మీరు చేసినది చాల reasonable గా వున్నది Scientific గా వున్నది, చాలమంచిగా వున్నదని వారు ప్రశంసించినారు ఎవరికిమీగ అయితే వారికి నమ్మకం వున్నదో వారే ఈ విధంగా ఈ బిల్లును ప్రశంసించినప్పుడు దానిలో ఏమీ తప్పులేదని వారు అంగీకరిస్తారని నేను భావిస్తున్నాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి :— ఆయనకూడ మారిపోయినారన్నమాట

మిస్టర్ స్పీకర్ — ఆయన గవర్నరు కనుక మంత్రులు ఏది చేసితే అదే అంటూ ఉంటారు. మీకు ఎందుకు బాధ?

శ్రీ జి. ఎల్లమందారెడ్డి :— Speaker గారు చెప్పినది correct

శ్రీ వి. చెర్లరామారెడ్డి :— ఇంతకుముందు dry land కు సీలింగు ఎక్కువ పెట్టినారు. దానిని ఇట్లాగే ఉంచినారు అప్పుడు wet land ను ఎక్కువ పెట్టినారు. దానిని యిన్నట్లు మినిమంగా పెంచినారు అన్నారు. రామకృష్ణారావుగారు చాల తెలివితో పెట్టినారు అని ఒప్పుకొని dry land ఎక్కువ పెట్టినారు అని అంటున్నారు. దాని అర్థం ఏమో నాకు తెలియలేదు, వారి తెలివిఅంతా Wet land వరకే ఉందా, dry land వరకు ఉందా? వారు తెలివిగలవారేనని నేను కూడ అంగీకరిస్తున్నాను. Wet land లో మనకు స్పష్టంగా కనబడుతున్నది. Wet land లో రెండు పంటలకు పండే దానికి అందులో ఏమీలేదు అప్పుడు నేనుకూడ వున్నాను. విజంగానే మేము అంగీకరించినాము. ఖామోష్ అంటే వేదవాక్యంగాని, బిజా బిజా తరువాత కాదు మన అనుభవాలను బట్టి చట్టం చేస్తాము. ఒక్కొసారి సమాస్తరి ఆయ్యేది అయితే అంచెంచెల్ ఒక సంవత్సరం తరువాత తీసి వేయవలసి వస్తుంది. మనం మన చట్టాలలో అనుభవాలను బట్టి అప్పుడప్పుడు మార్పులు తీసుకురావలసి వస్తుంది. అందుకే ఇది Assembly ఉంటుంది. నిజా మన అనుభవాలనుబట్టి దానిలో మార్పులు చేసుకొని వుంటుంది. రామకృష్ణారావు చెప్పే అప్పుడు చేసేవేమిటి? ఆ మాట కొస్తే అప్పుడు సవరించడం బుద్ధిహీనులనుకున్నా? లేక బుద్ధిమంతులు అనుకున్నా? అని మేము మాట్లాడవచ్చు. లోపాలుగా కనబడ్డ వాటిని సవరించినాము. మాకున్న వాటి కన్నిటిని చూచుకొనేవారంతా ఉంటారు. ఎక్కువ వున్న వాటిని ఉంచి, తక్కువ వున్న వాటిని విస్తృత చేసేటందుకు మార్పులు తెచ్చినారు అని ఆ పద్ధతిలో అయితే వెల్లడిస్తున్నారో అది వేరే విషయం మనవి చేస్తున్నాము. మీరు వారూ కొత్త విషయాలు ఏమి చెప్పలేదు. నంబూరు శేషావతారంగారు

కూడ క్రొత్త విషయం ఏమీ చెప్పలేదు. సీలింగ్ ఎక్కువ తక్కువ అన్నారు. వాటికి general గా జవాబు చెప్పాను. శ్రీ రంగారావుగారు కూడ క్రొత్త విషయం ఏమీ చెప్పలేదు. పూర్వం వారి అనుచరులు చెప్పిన విషయాలే వారు చెప్పినారు సి వెంకటరెడ్డిగారు "తెలంగాణాలో Tenancy Act Ceiling Act కలిసి pass అయినది అది final అయిపోయింది అది ఆచరణలోకికూడ వచ్చినది దాని వుద్దేశ్యం పూర్తి అయింది ఇప్పుడు ఎందుకు దీనిని తెచ్చినారు" అని అన్నారు దానికి జవాబుగా నేను సమాధానం చెప్పవలసిన అవసరం లేదను కుంటాను. ఇప్పుడు తెలంగాణా, ఆంధ్ర కలిసి ఆంధ్రప్రదేశ్ అయింది ఆంధ్రప్రాంతంలో ఈ Act లేదు అక్కడ ఈ Act పెట్టవలసి వచ్చింది. ఈ మిత్రులు ఒక విషయం జాగ్రత్తగా గమనించవలసి వున్నది. తెలంగాణాలో Act వున్నది. తెలంగాణా Act భారతదేశం అంతా ప్రసిద్ధి. చాల కఠినమైన Act అన్నారు చాల drastic Act అన్నారు. ఆంధ్రలో ఆసలు ఆట్టి చట్టమే లేదు సీలింగ్స్ చట్టము సంబంధించి ఆంధ్రలో కౌలుదార్లకు ఎటువంటి హక్కులు యిచ్చారో తెలుసుకోవాలి. కౌలు యిచ్చిన ఆరు మాసాలలో అతనిని తొలగించే హక్కు లేదు. ఆ ఆరు మాసాల తరువాత చెవులు పట్టుకుని వెళ్ళ గొట్టవచ్చుననే విధముగా ఆక్టులో వున్నది. తెలంగాణాలో కౌలు యిచ్చిన తరువాత ఒకదినం ఆయితేగూడ వారు రక్షిత కౌలుదార్లు అవుతారు అందువలన వారిని తొలగించే హక్కు లేదు. ఒకవేళ కొనుక్కోవలయునంటే మేము యిప్పుడు చెట్టుముగాని, అంతకంటే తక్కువగా యిప్పే వలయునని వుంది. ఆ విధముగా కఠినమైన ఆక్టు యిక్కడ్డ, సులభమైన ఆక్టు అక్కడ వుండినది. ఇప్పుడు మనం ఆంధ్ర తెలంగాణములు ఏకీకృతము కావలయునని హృదయపూర్వకముగా కాంక్షించేడి వారిలో నే నొకడను ఇటువంటి సందర్భములో ఆంధ్రఆక్టు ప్రకారం తెలంగాణా వారిని నడువమని చెప్పనా? తెలంగాణా ఆక్టు ప్రకారం ఆంధ్రప్రాంతం వారిని నడువమని చెప్పనా? ఇది ఎంత కష్టతరమైన విషయమో అర్థం చేసుకోవలయునని మిత్రులను కోరుతున్నాను ఈ సందర్భములో ఏమి చేస్తానో తెలియ చేస్తాను. అక్కడి వారిని కొంచెం ఎందుకి వీలును యిచ్చి, యిక్కడి వారిని కొంచెం వీలుకువచ్చి యిద్దరిని మధ్యమార్గములో కలిపెడి ప్రయత్నము జరిగినది. అందుకు పెద్దలయత్నం జరిగినమాట మాత్రం వాస్తవం. ఆ విషయమును కూడ మా మిత్రులు సృష్టీకరించుకొనవలయును.

ఈ విషయాన్ని గ్రహించి వుంటారని, నేదో ఒక మట్టుకు చేసి వేయడం మాత్రమే, ఆంధ్ర తెలంగాణాలు వేరు అనే భేదాన్ని నిర్మూలనకోసం ప్రయత్నం చేయడానికి ప్రయత్నించడం, మాత్రమే అని తెలుసుకోవలసిందిగా వేడుకొంటూ నా ప్రసంగాన్ని ముగిస్తాను. [illegible] అయినప్పటికి

తీసివేసి ఒక్కొక్కసారి బిల్లు యిద్దరికిమాడ సంతృప్తి కలిగించక పోవచ్చు. కొలంగాణావారు "ఎందుకు యీ మార్పులు చేశారు?" అని, ఆంధ్ర ప్రాంతము వారు 'మాకు యిదివరకు వున్న హక్కుల్నుంచి ఎందుకు తగ్గించారు,' అని అడగవచ్చు. ఈ చిక్కులన్నీ దృష్టిలోవుంచుకుని ప్రభుత్వం యీ బిల్లును సిద్ధం చేయడంలో ఎంతవరకు న్యాయము చేకూర్చింది? అనే విషయాన్ని గమనించండి. అప్పుడు అందరినీ ఏకీకృతము చేయవలసిన బాధ్యత ప్రభుత్వముపై వున్నది కనుక యీ విధమైన బిల్లు తీసుకరావలసి వచ్చిందని మీరు సంతోషిస్తారు. మన పొరుగునే వున్న మద్రాసువారు తీసుకు వచ్చిన బిల్లును చూడండి. మద్రాసు బిల్లును నేను చూశాను. స్త్రీ శేషం వేరే ఉన్నాను వారు. ఒక కుటుంబంలో తండ్రి, అయిదారుగురు కొడుకులు వుంటారనుకోండి. ప్రతి కొడుకుకు సంబంధించి ఒక్కొక్క సీలింగ్ తీర్చాలు చెయ్యమన్నారు వారు. అది హాస్యాస్పద మవుతుంది మేము యిక్కడ పెట్టలేదు. ఎంతమంది కొడుకులు వున్నా, అయిదుగురి వరకు ఒక యూనిట్ యివ్వమన్నాము, అయిదుగురి కంటే ఎక్కువవుంటే ఒక family holding అన్నాము. మనమిక్కడ ఈ ఒక ఉదాహరణముతోనే తమరు యీ బిల్లు సంపూర్ణముగా సిద్ధము చేయబడింది గమనించవచ్చును.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ చాల బోడుగు వుపన్యాస మిచ్చింది. అది అసలు బాంబో, ప్రతిబాంబో అనే విషయం నేను చెప్పవలసిన అవసరంలేదు. వారి ఉపన్యాసంమాత్రం చాల మంచిగాను, సమంజసంగాను వుంది.

శ్రీమతి అరుట్ల కమలాదేవిగారు కొత్త విషయాలేమీ చెప్పలేదు. పెంటపాటివారి బిల్లును రంగారెడ్డి వచ్చి కాపీలు చేసి పారేశాడు, తప్పులుంటే చెప్పమన్నారు. అమ్మా, నేను పొరుగు గ్రామానుండి వచ్చినవాడను. వాడు, మేము మొట్టమొదట కాన్గ్రెసులో కార్యకర్తలుగా పనిచేశాము. వారు కరుడుగట్టిన reactionary. మేము progressive అని పేరు అయిపోయి వారు కమ్యూనిస్టులుగా మిగిలిపోయినా వారికి అధికారముండి అలాంటప్పుడే వారు అంత ప్రేమగా మాట్లాడివారు. రెండవది నేను ప్రైవేటు బిల్లుకమిటీ ముందు చెప్పినట్లు చెప్పారు అన్నారు. నేను అదంతా మొదటినుండి మాట్లాడాను. అప్పటికిప్పుడు కాదంటేసరికి వర్కింగ్ పేపర్ తయారుచేస్తాను. నేను ఆ విషయాన్ని చేసి ఉన్నట్లుంటాను. కాని వెంకట్రావుగారు తయారు చేసిన బిల్లును చెప్పినప్పుడు తప్పులుంటే చెప్పివుంటే, ఎక్కడ నిబంధనలు మీరడం జరిగింది? వారు చెప్పలేదు గదా! ఈ విషయమంటారు నేను ఇవాళ చెప్పిన చెప్పకపోవటమే మంచిదని చెప్పవచ్చు.

[illegible] ఆ నిబంధనలు [illegible] మీరు [illegible] చెప్పాను. [illegible] చేశాము.

అయితే ఒక్క విషయంమాత్రం మరచి పోకూడదు 'ఎవడయితే భూమిపై పని చెస్తున్నాడో వాడు ఆ భూమికి యజమాని కావాలి' (దున్నేవాడికే దున్నిక్కి) అనే సిద్ధాంతాన్ని తు చ తప్పకుండా మేము అమలు జరుపుతున్నాం

శ్రీ షేక్ మౌలానా సాహెబ్ — 'దున్నేవానిదేభూమి' అన్నారు మంత్రి గారు, దున్నేది పశువులుగాని, మనుష్యులు కాదు కనుక వాటికే ఆ భూమి చెందుతుందా?

శ్రీ కె వి రంగారెడ్డి — మనిషి లేకుండా పశువులేపెద్దంగా దున్నుతాయో గౌరవ సభ్యులను చెప్పమనండి వాని జ్ఞానముతో అని ప్రశ్నిస్తారు ఆ విషయం వారు గ్రహించాలి

రెండవది పీలైనంత ఎక్కువభూమి జమిందారులకు చేందేందుకు వీలుగా సీలింగ్ ఏర్పాటు చేశారు అని విమర్శించారు మేము జమిందారులకు ఒక్క inch భూమికూడ యివ్వడంలేదు బిల్లులో ఎక్కడయినా అటువంటి అవకాశ మున్నట్లు ఋజువుచేస్తే దానిని తీసివేయడానికి నేను ఎల్లప్పుడు సిద్ధమే. అయితే 'మీరు వారినుండి ఎక్కువ భూమి లాగుకొనుట లేదు, తక్కువభూమి లాగు కొంటున్నారు' అనిఅంటే అందుకు నేను కొంతవరకు ఒప్పుకుంటాను దానికి కార ణాలు నేను 'సీలింగు' గురించి తెలియజేస్తూ మనవి చేశాను.

శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారు సిద్ధాంతాలకు సంబంధించి కొన్ని మాటలు మాట్లాడినారు. ఒకమాట మాత్రం వారు మాటిగా అన్నారు. ఎవరో కొంతమంది బీద ప్రజలకు ఉపయోగమయ్యేందుకు ఒక వుద్యమం లాంటిది, తీసుకువస్తే దానిని నేను అరికట్టి, సాగకుండా చేసినానని వారు ఆరోపించారు. అవసరమైతే ఆ విషయం వారు మార్కాపురం భూమిని దృష్టిలో పెట్టుకుని చెప్పి వుంటారు. మరొకటి ఆ విధముగా చేసినది యిప్పటివరకులేదు. కనుక నేను ఆ విధంగా భావించడానికి ఆవాబు చెబుతాను. అక్కడ కొంతమంది బీదలకు భూమి పంచి పెడతారని వాలుగైదు వందల మందిని తీసుకుపోయి ఒక పట్టా భూమిపై దౌర్జన్యం జరిపినారు. 'మీకు భూమి పంచిపెడతారు' అని వారు 30, 40 వేల రూపాయల వరకు వారివద్ద తీసుకున్నమాటకూడ నిజం. 'భూమి అంతా మేము పంచిపెడతాం' అని బయలుదేరిన వారి చర్యలను నేను ఖాతరుచేయకుండా చేసినమాట నిజం. అటువంటివి ఎక్కడ బయలుదేరినా మేము అధికారములో వున్నప్పటికి, లేనప్పటికి అరికట్టడానికి తప్పక ప్రయత్నిస్తామని నేను వారికి జవాబు చెప్పుచున్నాము.

శ్రీ [illegible] కోటయ్యగారు వేరే విషయాలేమి చెప్పలేదు గాని కొన్ని సిద్ధాంతాలు చెప్పారు. ఆ సిద్ధాంతాలు భారతదేశంలో ఎక్కడా, ఎవరూ

మాట్లాడినట్లు నేను చినలేదు వారు– నైద్యంచేస్తున్న వారు ఒక తెగ, ఉద్యోగము చేస్తున్న వారు ఒక తెగ, వాణిజ్యములో నున్న వారు ఒక తెగ, భూమిపై నుండి ఉద్యోగము చేస్తున్న వారు ఒక తెగ, అని వాలుగు తెగలుగా విభజించారు. ఈ నాలుగు తెగలకు సంబంధించి నాలుగు విధాలుగా బిల్లులో అవకాశ ముండవలయు నన్న ట్లుగా చెప్పారు ఆవిధంగా ఎందుకు చేయవలయునో నాకు తెలియడం లేదు. బహుశ యిది అన్ని వృత్తులకు సంబంధించి సీలింగ్ ఏర్పాటు చేస్తున్నప్పుడు ఆలోచనకు రావచ్చు. ఈ సమయంలో దానిని గురించి ఆలోచించ వలసిన అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీ గంగారెడ్డిగారు దీనిని సపోర్టుచేస్తూ 'కొన్ని లోపాలున్నాయి, సవరిం చాలన్నారు వారు ఆ లోపాలు చెబితే సవరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న దని మనవి చేస్తున్నాను (శ్రీ రాజుగారు స్వతంత్రపార్టీలోని ఇతర సభ్యులు చెప్పిన విషయాలే చెప్పారు వేరుగా ఏమీ చెప్పలేదు కనుక నేను జవాబు చెప్ప వలసిన అవసరం లేదు. (శ్రీ అవులసాంబమూర్తిగారు పంచి పెట్టడానికి భూమి దొరక దన్నారు. మరి ఏమి చేయాలో, భూమి ఎల్లా సంపాదించాలో చెప్పలేదు. అసలు భూమి వుంటే ఎక్కువ వాళ్ళకే దొరుకుతుంది. ఉన్న భూమి సీలింగుకు సరిపోతే పంచి పెట్టడానికి ఏమీ వుండదు. ఇన్నాళ్ళు మీరు చెబుతూ వచ్చారు నేను ఆలోచించే వాధను. (శ్రీ జగన్నాధముగారు కూడ ఇతర స్వతంత్ర సభ్యులు చెప్పిన విషయాలే చెప్పారు. కొత్త విషయాలేమీ చెప్పలేదు (శ్రీ ఎన్ శ్రీనివాసరావుగారు కూడ కొత్త విషయాలేమీ చెప్పలేదు. (శ్రీ వెంకట రెడ్డిగారు కూడ కొత్తగా ఏమీ చెప్పలేదు. (శ్రీ బాగారెడ్డిగారు బిల్లుకు అనుకూలంగానే మాట్లాడారు. (శ్రీ సుబ్బన్న గారు ఇతర కమ్యూనిస్టు సభ్యులు చెప్పిన విషయాలే చెప్పారు కాని కొత్తగా ఏమీ చెప్పలేదు. (శ్రీ బల్లమర్రి రెడ్డిగారు చాల భూములు పడి వున్నాయి అన్నారు. కాని ప్రభుత్వ లెక్కల ప్రకారం చాల భూములు పడిలేవని నేను ఇంతకుముందే చెప్పాను. పడివున్న భూములు ఆంధ్రలో కొన్ని వేల ఎకరాలు కంటే ఎక్కువలేవు తెలంగాణాలో కొన్ని లక్షల ఎకరాలు ఉన్నాయి వాటిని పంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మిమ్మల్ని కోడానికి పర్మిషన్ ఇస్తే చాల మంచివాళ్ళు దున్నేస్తారు అని ఒక గౌరవ సభ్యులు చెప్పారు. దున్నేయడానికి పర్మిషన్ ఇస్తే దున్నడమే కాక, ఇరవై ఎకరాలంటే పరిణామాలు ఎలాగో గౌరవ సభ్యులు గమనించాలి. ఆ భూమి ఎవరు దున్నుకొన్నా, ఆ భూమి ఎవరి ఆధీనంలోకి వెళుతుంది? ఇతరులు వాళ్ళకు భూమి కావాలంటే దొంగలాగో మోసంతో వాళ్ళ భూమి కావాలని దొబ్బలాడుకోవడం మొదలు పెడితే రక్తపాతం జరుగుతుంది. లా అండ్ ఆర్డర్ అనేది లేకుండా పోతుంది. అందువల్ల ఇది మంచి పద్ధతి కాదని, మనం భావించాము. ఎవరి భూమి వారికి ఇవ్వడం వల్లనే కాకుండా మిగులు భూమిని ఎంచుకొని, ఎవరి భూమి వారికి ఇవ్వడం వల్లనే కాకుండా మిగులు భూమిని ఎంచుకొని

ఒక్క ఇంచ్ కూడ దున్నుకోలేరు అందువల్ల, ప్రభుత్వం చట్టంద్వారా, నియమాల ద్వారా నిబంధనలద్వారా యీ భూమి ఫలానా వారిది, యీ భూమి ఫలానా వారిది అని చెప్పవలసి వుంటుంది మరి, కమ్యూనిస్టు ప్రభుత్వం వచ్చినప్పుడు అట్లా చేయగలుగు తారేమో కాని డెమోక్రసీలో అట్లా చేయడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను ఇటువంటి బిల్లును ఒక్క రంగారెడ్డిగారె తెచ్చారు, ఇది వినాశకర మైన బిల్లు, ఇటువంటి బిల్లును భారతదేశంలో ఎవ్వరూ తేలేదు అన్నారు. కారణ మేమంటే భూములు, దొరుకుల లేదంటున్నారు. కొన్నాళ్లు అంధ్ర మదరాసులు కలిసి వున్నాయి ఇప్పుడు మదరాసు స్టేటు తెచ్చిన బిల్లు వారికి చూపిస్తాను. అందులో సీలింగ్ 30 ఎకరాలు అని చూపించారు ప్రొ. ధర్ అని ఎక్స్‌పర్ట్ వేశారు కుటుంబంలో భాగాలు దొరికేవారందరికీ, ఐదుమించు కుటుంబంలోని ప్రతి వ్యక్తికీ భాగాలనే షేరుతో, విడి విడిగా సీలింగులు నిర్ణయించాలన్నారు. ప్రతి ఒక్కనికీ ఒక సీలింగు అంటే ఆ బిల్లు ప్రకారం ఎంత భూమి దొరుకుతుందో ఆలోచించాలి. రంగారెడ్డి బిల్లు తెచ్చాడు, రంగారెడ్డి బిల్లులో అది జరుగుతోంది, రంగారెడ్డి బిల్లులో ఇది జరుగుతోంది అంటారు అది ఎంత సబబో ఆలోచించుకోవాలి. అస్తమాను, రంగారెడ్డి, రంగారెడ్డి, అంటే ఏమిటి అర్థం? ఇవి ప్రభుత్వ విధానం తెలియని మాటలా, లేక తెలిసికూడ యీ విధంగా మాట్లాడుతున్నారా? వారలా మాట్లాడండచూస్తే వాకు చాల ఆశ్చర్యం వేస్తోంది బిల్లు అనేది ఒక వ్యక్తి గాని, వ్యక్తిగాని భావనకువచ్చినట్లుగా తీసుకురాదు, ప్రభుత్వానికి ఒక పాలసీ వుంటుంది ఆ పాలసీని పార్టీ అంగీకరిస్తుంది, ఆ తరువాత కాబినెట్ ఆమోదిస్తుంది. మైగా ఇది ప్రత్యేక బిల్లు అయినందువల్ల, ఇండియా గవర్నమెంటు యొక్క అంగీకా రంకూడ కావలసిఉంటుంది. ఇన్ని జరిగి, శాసనసభముందుకు వస్తుందేకాని రంగారెడ్డి ఒక్కనాడు తెచ్చి వెడితేరాదు. చట్టం చెయడానికి ఏమి నియమాలున్నాయో తెలి యకుండా వారట్లా అంటున్నారా, లేక తెలిసి బుద్ధిపూర్వకంగానే రంగారెడ్డికి మసి పట్టిందని అంటున్నారా అవేది అర్థం చేయమని నమ్మి తమించాలి. కాబినెట్ ఆమోదం పొందనిదే కాదు. బిల్లును రంగారెడ్డిగారు మాత్రమే, ప్లానింగ్ కమీషను చూచింది, కాబినెట్ చూచింది. కాబినెట్‌లో ఒక్కరికాదు, మూడుసార్లు అలోచించి, సెక్టార్ వైజ్ సెక్షన్ అంగీకరించడం జరిగింది. ఆ తరువాత సభముందుకు వచ్చింది కనుక ఏదో ఒక వ్యక్తికి ఇష్టమున్నట్లు రాలేదు. ప్రజాభిప్రాయానికి భిన్నంగానే యీ బిల్లు వచ్చిలేదని మనవి చేస్తున్నాను.

దీనిపై పలువురు సభ్యులు మాట్లాడినారు. ఒకరిద్దరుతప్ప, అందరు వారి పత్రికలుకూడ చూచి పరిశీలనతో మాట్లాడినారు. చాల మంచి సలహాలుకూడ ఇచ్చారు. ఆ మంచి సలహాలను పరిశీలనలో పెట్టి సందర్భానుసారంగా వాటిని ఉపయోగించుకుంటాము. ఎవరికి వీలుగా వారు ఉపన్యాసం చేసినప్పుడు వారి ఉపన్యాసాలను ఆధారంగా చేసుకొని సమాధానం చెప్పడం జరుగుతుంది. ఇంకా ఎవరైనా మాట్లాడదలచుకుంటే మాట్లాడవచ్చు.

మిస్టర్ స్పీకర్ – ఇదివరకు ఒకసారి దీనిని ప్రజాభిప్రాయానికి పంపించారు ఈ మధ్యలో మళ్లా చాల మార్పులు జరగడంవల్ల ప్రజాభిప్రాయంకూడ మారి వుంటుంది కాబట్టి మళ్లీ ప్రజాభిప్రాయానికి పంపించాలని (శ్రీ రాజగోపాలనాయుడు గారు ప్రతిపాదిస్తున్నారు

Sri P Rajagopala Naidu: Sir, I beg to move:

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 as reported by the Joint Select Committee be recirculated for public opinion as the public opinion has vastly changed and the basic principle of the Bill is also radically changed"

Mr. Speaker:- Amendment moved

(Pause)

Mr. Speaker:- The question is:

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 as reported by the Joint Select Committee be recirculated for public opinion as the public opinion has vastly changed and the basic principle of the Bill is also radically changed."

The amendment was negatived.

Sri Vavilala Gopalakrishnayya:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 be recommitted to a Select Committee."

Mr. Speaker: Amendment moved.

(Pause)

Mr. Speaker: The question is:

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 be recommitted to a Select Committee."

The amendment was negatived.

Sri Vavilala Gopalakrishnayya demanded a poll.

The House divided then

Ayes 32. Noes: 98

The amendment was negatived.

Mr Speaker The question is:

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Bill, 1960 be read a Second time."

The motion was adopted.

Mr Speaker. The House will now adjourn and meet again at 8.30 A M tomorrow.

The House then adjourned.